REGD NO. H 18

ఏడిప్రతి 0-25 పై.

8-3-68 శుక్రవారం

9-3-68 శనివారంనుండి
నెల్లూరు
శ్రీ లీలామహల్‌లో
Brother of
Frankenstein
భయంకర నరరాక్షసి
కలర్-సినిమాస్కోప్
యెన్నడూ చూడని పోటోగ్రఫీ

జమీన్‌రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

నంవుటి 40 ★ నంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ 10 నంచిక

ఫోన్ : 335. స్థాపితం : 1958.
వొమ్మెన సుబ్రహ్మణ్యం
అండ్ సన్సు
నంతపేటు - నెల్లూరు
డీలర్లు:- ఇనుము, హార్డువేరు, రంగులు
కార్పెంటరీ టూల్సు, "AVERY"
ప్లాటుపారం కాటాలు, చిన్నటూల్సు
తూకములు, కొలతలు, కాంటరీవేరు.

రాజ్యసభ ఎన్నికలు

ముఖ్యమంత్రి ప్రతిపాదన- ప్రతిపక్షాల సంకోచం!

రాజ్యసభ ఎన్నికలు నమీపిస్తున్నకొద్దీ, కాననసభ లాబీల్లో నంచలనాలు అధిక మవుతున్నవి.

పార్టీ అభ్యర్థులు కాక స్వతంత్రంగా పోటీ చేయాలనుకుంటున్న అభ్యర్థులు, సానికొమ్ము మాలకొండారెడ్డి, పెద్దిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కె. ఆర్. వల్లాభిరామ్ గారలు లాబీలకురావడం, నభ్యులను-పార్టీ నాయకులను కలుసుకొనడం జరుగుతున్నది. ఇది కాక పార్టీనాయకులుకూడా మంతనాలు సాగిస్తున్నారు.

మా హైదరాబాదు విశేషాలు

ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారే ఈ విషయంలో చొరవ తీనుకున్నారు. అయన వుభయ కమ్యూనిస్టు నాయకులకు చాలా "విజ్ఞతా పూర్వక"మైన నూచన ఒకటి చేశారు: కాంగ్రెస్‌పార్టీ స్వబలంపైన నిస్పృహ కోచంగా గెలుచుకోగల నాలుగుసీట్లు కాక మరొక దానికికూడా కమ్యూనిస్టులు సహాయం చేసేట్టయితే, వచ్చే జూలైలో జరుగనున్న రాష్ట్రవిధానమండలి ఎన్నికల్లో రెండు కమ్యూనిస్టుపార్టీలకు చెందిన ముఖ్యమంత్రి ద్వీన్, వ్యవసాయరావు గారలు తిరిగి ఎన్నికకావడానికి కాంగ్రెస్ పార్టీ మద్దతు వుంటుందని బ్రహ్మానంద రెడ్డిగారు తెలియజేశారు.

మార్క్సిస్టుపార్టీ నాయకుడైన బి. నాగిరెడ్డిగారికి ఈ నూచన హేతుబద్ధంగానే తోచిందట. అనే, వ్యక్తిపక్షాలకు మొత్తం ఎనభైనాలుగు ఎనభైఐదు ఓట్లు ఎనెంబ్లీలో వున్నాయి కనుక నమైక్య కృషి చేసి మొత్తం ఆరు సీట్లలో రెండిని వ్యతిపక్షాలు నేకరించుకోవాలని స్వతంత్రపార్టీ నాయకుడు గౌతు లచ్చన్న, కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి నీలం రాజశేఖరరెడ్డిగారు అలోచిస్తున్నారు. ఈ దృష్టితోనే రాజశేఖరరెడ్డిగారు గతవారం నాగిరెడ్డిగారిని కలుసుకొని ఉభయపార్టీలు కలిసి ఐదవ స్థానానికి (అరవస్థానానికి స్వతంత్రపార్టీ అభ్యర్థి డాగర్లమూడి చంద్రమౌళి ఎంపిక అయ్యారు; అయన ఎన్నికకాయం) ఒక అభ్యర్థిని నిలపాలని కోరారట. మార్క్సిస్టు పార్టీ కోరేట్టయితే కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థినే రాజ్యసభకు నిలువుకోవచ్చునట. కమ్యూనిస్టు పార్టీ పూర్తిగా బలవరుస్తుంది. కాని జాన్‌లో

—కొరవ 8 వ పేజీలో



గత 25 తేది జిల్లా అభివృద్ధి సేవానంఘ నమావేశంలో కలెక్టరు శ్రీ శంకరన్ వుపన్యసిస్తున్నారు. ఈ నందర్భంలో మాజీకలెక్టరు శ్రీ మంయప్ప చిత్ర పటాన్ని రివిన్యూ అపీనరు శ్రీ చంద్రమౌళి ఆవిష్కరించారు. శ్రీ వెన్నెలకంటి రామయ్యగారుకూడా చిత్రంలో వున్నారు.

అభివృద్ధిపన్ను చెల్లించి కనుపూరుకాల్వ పునఃప్రారంభానికి రైతాంగం పూనిక

-సమితి సమావేశంలో ప్రతిపాదన

60 లక్షల రూపాయలు ఖర్చయి, ధనాభావంతో నిల్చిపోయి, వెచ్చించిన ద్రవ్యంకూడా వ్యర్థమైనస్థితిలోవున్న కనుపూరుకాల్వనిని ఏ విధంగానైనా ప్రారంభించి పూర్తి చేయాలనే ఆలోచన, చర్చ, కదలిక యిటీవల ప్రారంభమైంది. కలెక్టరు శ్రీ శంకరన్ దీనిపట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లున్నారు. నమితి అధ్యక్షుడు శ్రీ రామిరెడ్డి దశరథరామరెడ్డి కలవరిస్తున్నారు. ఈ నియోజకవర్గం పాతకావు శ్రీ వేమారెడ్డి వెంకటరెడ్డిగారికి ఏదో చేయాలనే అనక్తి వుంది. రైతాంగమూ ఈ కాల్వ పూర్తి అయ్యే వరకుపడియకోనం చేయి దేముళ్ళకు మ్రొక్కుతున్నది.


ఈ కాల్వ పరిపూర్తి వల్ల ఇంతమందిలో ఇంతగావున్ను వుద్దేశ్యం, మొన్న 29 తేది వెంకటాచలం నమితికార్యాలయంలో జరిగిన జిల్లా అభివృద్ధినంఘ నమావేశంలో ఒక్కసారిగా బహిర్గతమైంది. నమితి అధ్యక్షుడు శ్రీ దశరథరామరెడ్డి ప్రారంభోపన్యానంచేస్తూ; రైతు లు అభివృద్ధినన్ను

—కొరవ 10 వ పేజీలో

విజయ-నిర్మల ఆటోసప్లయిస్

ఏ. సి. విహార్ – ఏ. సి. బిల్డింగ్సు – ఏ. సి. సుబ్బారెడ్డిరోడ్డు.

**** నెల్లూరు ****



రూ. 4000/- లు ఖరీదుచేసే అన్ని హంగులుగల

175 రాజదూత్ మోటార్‌సైకిల్

సులువైన వాయిదాల పద్ధతిపై లభిస్తుంది.

**** మా సభ్యత్వ నిబంధనలు ****

(1) మా యీ మోటార్‌సైకిల్ అభిమానులసంఘంలో నూరుమంది సభ్యులుంటారు

(2) ప్రతి సభ్యుడు నెలకు రూ. 200/- లు చొప్పున 25 నెలలు చందా చెల్లించవలెను.

(3) ప్రతి నెలా 6 తేదీలోగా సభ్యులు తమ చందా చెల్లించవలెను. 10 తేది సాయంత్రము 5 గంటలకు ఆఫీసులో హాజరైన సభ్యుల సమక్షంలో "డ్రా" జరుపబడును. ప్రథముడుగా వచ్చిన సభ్యునికి మోటార్‌సైకిల్ ఇన్సూరెన్సుతో రిజిస్టరు చేయబడి 15 తేదీ డెలివరీ యివ్వబడును. ఆ నాటినుండి ఆ అదృష్టశాలి చందా చెల్లించనవసరంలేదు.

(4) 25 నెలలు పూర్తి అయిన వెంటనే అందరికి మోటార్‌సైకిళ్లు యివ్వబడును.

(5) ఏ సభ్యుడైనను వాయిదా సొమ్ము సకాలములో చెల్లించని యెడల అట్టి సభ్యునిపేరు జాబితానుండి ఏ నోటీసు లేకుండా తొలగించబడును.

(6) ఈ విధముగ ఏర్పడు ఖాళీలను భర్తిచేయుటకు మాకు సంపూర్ణ స్వేచ్ఛకలదు.

—విజయ - నిర్మల ఆటోసప్లయిస్ - ఆర్గనైజర్.

జమీన్‌రైతు - కీలక ఉగాదిసంచిక

29-3-1968 తేది వెలువడుతుంది.

సారవంతమైన రచనలు - చక్కని బొమ్మలు - అందమైన ముఖచిత్రం - ఆకర్షణీయమైన ఇతర అంశాలు వుంటాయి.

మంచి కథలు, పద్యాలు, నేయాలు, సంస్కృతి ఛాయాచిత్రాలు కృతజ్ఞతతో స్వీకరింపబడుతాయి.

వ్యాపార వాణిజ్య ప్రకటనలకు విలువైన అవకాశం.

వివరాలకు: జమీన్‌రైతు - నెల్లూరు (ఫోన్ : 54)

నోటీసు

నెల్లూరు జిల్లా, రాపూరు తాలూకా, రాపూరు గ్రామ పంచాయతీకి సంబంధించిన బస్‌స్టాండు, బండ్లదొడ్డి కూరగాయల మార్కెట్టులలో 1968–69 సం॥ మునకు అనగా 1-4-68 తేది నుండి 31-3-69 తేదివరకు రుసుములు వసూలు చేసుకొను హక్కును పంచాయతీ ఆఫీసు రాపూరునందు 19-3-68 తేది పగలు 2 గం॥కు బహిరంగ వేలము వేయబడును. పాటలో పాల్గొనువారు యీ క్రింద కనుపరచిన ప్రకారము నిర్ణీతమైన ధరావతు చెల్లించి, పాటలో పాల్గొనవచ్చును. వేలంషరతులు వగైరాల వివరములు ఆఫీసు పని చేయు కాలములో తెలుసుకొనవచ్చును.

తేది	పాట వివరములు	ధరావతు
19-3-68	బస్‌స్టాండు	రు. 50/-
	బండ్లదొడ్డి	రు. 25/-
	కూరగాయలమార్కెట్టు	రు. 25/-

యన్. రామకృష్ణ,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
రాపూరు గ్రామ పంచాయతీ.

నెల్లూరు మునిసిపాలిటీవారి
టెండరు నోటీసు

1968–69 సం॥నకు నెల్లూరు పురపాలక పారారోగ్యశాఖ సిబ్బందికి సరఫరా నిమిత్తం షుమారు 1600 కి॥ గ్రా॥ స్వచ్ఛమైన కొబ్బరినూనె సంవత్సరమంతయు సరఫరా చేయుటకు సీలు వేయబడిన టెండర్లు 23-3-68 తేది సాయంత్రము 4 గంటల లోగా నెల్లూరు పురపాలక సంఘ కార్యదర్శివారిచేతగాని, వారిచే అధికారము పొందినవారిచేతగాని స్వీకరింపబడును. వచ్చిన టెండర్లుదార్ల సమక్షములో అదేరోజు సాయంత్రం 4-30 గంటలకు టెండర్లు విప్పబడును. నిర్ణీత కాలములో, నిర్ణీత ఫారములో రాని టెండర్లు ఆమోదముకొరకు పరిశీలింపబడవు. టెండరు పెట్టదలచువారు రు. 800/- లు ధరావతు చెల్లించి పొందిన రశీదును టెండరుతోటి జతపరచవలయును. టెండరు షెడ్యూలును రూ. 1/- చెల్లించి టెండరు షరతులతోటి నెల్లూరు పురపాలక సంఘ కార్యాలయమునుండి పొందవచ్చును.

యం. వెంకటేశ్వరరావు,
మునిసిపల్ ఇంజనీరు మరియు
సెక్రటరీ ఇన్‌చార్జి – నెల్లూరు.

విజయనగరం ము॥ కోర్టులో
O. S. No, 341 of 1964.
E. P. No. 358 of 1967.

వౌడువల్లి పైడితల్లి —డిక్రీహోల్డరు.
కర్రి గురుమూర్తివగైరాలు— జె. డెట్టర్సు.

పై అమలుపైకం వసూలుకు షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టువారి యెదుట 25-3-68 తేది పగలు 11 గంటలనుండి సా॥ 5 గంటలవరకు వేలం వేయబడును. వలయువారువచ్చి పాడుకోవచ్చును.

షెడ్యూలు:-

విశాఖపట్నంజిల్లా, విజయనగరం కొత్తపేట దక్షిణవార్డులోచేరి అద్దేపల్లివారి వీధి రోడ్డుకు వుత్తరశ్రేణిని యున్నటువంటిన్ని, Mc డోర్ నె. 13/95/8687 దకలిగి [తూ–ప] 13.71 మీ. [వు–ద] 7.77½ మీ. కొలతలుకలిగి జె. డి. ఆర్. స్వాధీనానుభవములో యున్న పెంకుటియిల్లు - నివేశనములకు హద్దులు:- [తూ] కోన బంగారి యింటికిన్ని, యీ యింటికి మందడిగోడ [ద–వ] మునిసిపల్ రోడ్డు [ఉ] కిష్టఅయ్యరు యింటికిన్ని, యీ యింటికి మందడిగోడ.

—సర్కారుపాట రూ. 4000/- లు.
—వి. నరసింహ్వామూర్తి,
డిక్రీహోల్డరు అడ్వకేటు.

★ జమీన్‌రైతు ★

శ్రీ ప్లవంగ ఫాల్గుణ శుద్ధ నవమి శుక్రవారం 8–3–1968

అరణ్యరోదనం

చేనేత పరిశ్రమ ఎంత ప్రాచీనమైనదో, ఆ పరిశ్రమ బ్రతకడానికి చీరలు ధోవతులు దానికి కేటాయించాలనే ఆందోళన కూడా అంత పాతది. చేనేత నాయకులు అడుగుతూనే వున్నారు; తీర్మానాలు చేస్తూనే వున్నారు; ప్రతి ఏడూ చేనేత వుత్సవాలు జరిపి ప్రసంగాలద్వారా, నినాదాలద్వారా ప్రభుత్వాన్ని ప్రార్థేయ పడుతూనే వున్నారు. కాని, అదంతా అరణ్యరోదనమైపోతున్నది.

ఆంధ్ర ప్రదేశ్‌లో చేనేత పరిశ్రమ ఆధారంగా జీవనం సాగించేవారు లక్షల మంది వున్నారు. కుటుంబంలోని సభ్యులందరూ, అనమగ తేడాలేకుండా, నేత పనిలో నిమగ్నులై వుంటారు. వారు ఆంకోవని చేయలేరు, చేతకాదు; గుడ్డ నేసుకున్నరోజు గంజికాగాలె, లేకుంటే పిల్లమేక అందరూ పస్తులు వుండాలె. అందువల్ల చేనేత విషయంలో ఏమాత్రం అశ్రద్ధజరిగినా, ఆ పరిశ్రమ ఏమాత్రం కుంటుపడినా వేలాది కుటుంబాలు చేతులు ముడుచుకొని కూర్చోవలసి వుంటుంది; పట్టణ ప్రాంతాలను పట్టి పీడిస్తున్న నిరుద్యోగసమస్య, పల్లెసీమలలో కూడా విలయతాండవం చేస్తుంది. ఈ సమస్యను అపరిష్కృతంగా వదలి పెట్టడం, అశ్రద్ధ చేయడం ప్రమాదకరమే అవుతుంది.

చేనేత పరిశ్రమను మిల్లుల పోటీనుండి రక్షించి నిలబెట్టుటకు చీరలు, ధోవతులు ప్రత్యేకించమని కోరుతున్నారు. అది సమంజసమైనది, సత్వరం ఆమోదించదగినది. సాధారణంగా మన స్త్రీలలో అత్యధికభాగం చేనేత చీరలనే ధరిస్తారు. పురుషులుకూడా నేత పంచలనేకట్టుకుంటారు. నాణ్యతలోకూడా చేనేతచీరలు ధోవతులు తీసి పోవు. అయితే, ఆకర్షణలో ధరలో మిల్లుచీరలతో చేనేత చీరలు పోటీ పడలేకపోవచ్చు. కాని, చేనేత విశిష్టతకూడా కొన్నిటిలో లేకపోలేదు. విదేశీయులనుసైతం ముగ్ధులనుచేయగల చేనేత జరీచీరలతో మిల్లు చీరలు తపస్సుచేసినా సాటిరాలేవు. మామూలు చౌకరకాల్లోకూడా, డిజైన్లకు సంబంధించి, మిల్లుచీరలస్థాయిని చేరుకొనుటకు చేనేత పరిశ్రమ ప్రత్యేక ప్రయత్నం చేస్తున్నట్టే కనపిస్తుంది. అదిగాక, వాయిల్సు బయలుదేరిన తర్వాత, మిల్లుచీరలు సామాన్యులకు అందుబాటు లేకుండాపోయాయి. ఆ దృష్టినుండి చూచినా చేనేతచీరలే జన సామాన్యానికి అవసరము, అందుబాటు అనేది నిర్వివాదంశం. ధోవతులుకూడా అంతే. సంపన్నులు, నాజూకుమనుషులు తప్ప, మిల్లుధోవతులకు మామూలు ప్రజలుపోరు. అందువల్ల చేనేతకు చీరలు ధోవతులు కేటాయించడమంటే; ఆ పరిశ్రమను శతాబ్దాలపర్యంతం తరతరాలుగా నమ్ముకునివున్న చేనేతపారిశ్రామికులకు చేతినిండా పనికల్పించడమేకాక; సామాన్య ప్రజలస్థితికి తగినవస్త్రాన్ని అందుబాటు చేయడంకూడా అవుతుంది. నాణ్యాలపోటీలో, నాజూకుతనంలోపడి పేద, మధ్యతరగతి కుటుంబాలు నలిగిపోతున్నవి. ఈ మోజునుండివారిని మరలించడంకూడా అవసరమనేది ప్రభుత్వం గుర్తించాలె.

చేనేతగుడ్డ–ముఖ్యంగా, కొన్నిరకాలు–ధరలో ఎక్కువనే అనిపిస్తది. మన్నిక విషయంలోకూడా మిల్లుకు – చేనేతకు కొంత తేడా వున్నదేమోనని పిస్తుంది. మిల్లు వస్త్రాలనుండి ప్రజలదృష్టి చేనేత వైపుకు త్రిప్పాలంటే, ముఖ్యంగా ధరల విషయంలో ఒకపైసా తక్కువగా, కనీసం సమానంగానైనా వుండేట్లు చూడకుంటే ప్రయోజనంలేదు. క్వాలిటీని కాపాడడంలోకూడా చేనేతకొంత సమ్మకాన్ని పెంచుకోవలసివున్నది. ఈ సమస్యలనుకూడా పరిశీలించి, ఇటు ప్రభుత్వము, అటు చేనేత పరిశ్రమలోని పెద్దలు ఎవరివంతుధర్మాలు, బాధ్యతలు వారు నిర్వర్తించవలసివున్నదని మనవిచేస్తున్నాము. మన సంస్కృతికి, సాంప్రదాయానికి, ఆచారానికి ప్రతిబింబంగా; లక్షలాది కుటుంబాలకు బ్రతుకు తెరువుగా; పల్లెటూరి పరిశ్రమగా వున్న చేనేత వర్ధిల్లాలె! దాని అభ్యున్నతికి ప్రభుత్వం అన్ని సహాయాలు చేయాలె!!

మద్రాసులో తెలుగు దుస్థితి

నిన్న మొన్నటివరకు తెలుగువాళ్లకుకూడా రాజధానిగావుండిన మద్రాసులో, ఆంధ్రులకుకూడా శాసనసభగా వుండిన మద్రాసు శాసనసభలో, ఈనాటికి 60 లక్షలకు తక్కువకాని మద్రాసులో ఒక తెలుగు శాసనసభ్యుడు తెలుగులో ప్రసంగించడం ఆక్షేపనీయమైనదంటే, అది పెద్ద వాగ్వివాదమైనదంటే నవ్వవలెనో, ఏడ్వవలెనో తేల్చలేకున్నాము. ఈసంఘటన చూచిన తర్వాత అఖండమైన ఈ భారతదేశం ఖండఖండాలు కాకుండా నిలుస్తుందా అనే ఆవేదన కలుగకుండా పోవడంలేదు.

ఆక్షేపించింది భాషా విషయంలో వీరశైవులుగా చిందులు త్రొక్కుతున్న డి. ఎం. కె. వారైతే పట్టించుకోవలసిన అవసరంలేదు; బాధపడవలసిన ప్రమేయంలేదు. కాని జాతీయ సమైక్యతను ప్రబోధిస్తున్న కాంగ్రెసువాది; తల వగులగొట్టుకున్నా అర్థంకాని తన తమిళ ప్రసంగాలను దేశప్రజలపై రుద్దుతున్న కామరాజ్ శిష్య పరమాణువు కావడం శోకించవలసిన విషయం. దేశ స్వాతంత్ర్యం భంగమైనా, దేశ సమగ్రత కుంటుపడినా, జాతిఐక్యత అడుగంటినా, ప్రజాస్వామ్యం వినాశమైనా ఇలాంటి కాంగ్రెసువాదుల వల్లనే అవుతుందనే అనుమానము బొడసూపుతున్నది.

హోసూరునుండి ఎన్నికైన శ్రీ వెంకటస్వామి అనే తెలుగువాడు, బడ్జెట్‌పై తెలుగులో మాట్లాడడం మొదలుపెట్టేవరకు యీ రగడంతా ప్రారంభమైంది. ఒకరిద్దరు డి. ఎం. కె. మంత్రివర్యులు కూడా తెలుగు ప్రసంగానికి ఆక్షేపణ తెలిపారు. డి. ఎం. కె. వారైనా, సభాధ్యక్షులుకాబట్టి స్పీకరు శ్రీ ఆదిత్యన్, ఏ సభ్యుడైనా తన మాతృభాషలో మాట్లాడడానికి హక్కున్నదని రూలింగు యిచ్చారు. తనకు ఇంగ్లీషు, తమిళం వచ్చునని; కాని తన అభిప్రాయాలను తెలుగులో వ్యక్తం చేయగలిగింత స్పష్టంగా ఆ భాషలలో వ్యక్తం చేయలేనని శ్రీ వెంకటస్వామి అనగా, నీమాతృభాషలో మాట్లాడడానికి ఆలా నొచ్చుకొని ప్రార్థేయపడటావేమిటి అని స్పీకరు వెంకటస్వామిగారిని వీపుతట్టి ధైర్యం చెప్పినట్టు ఆత్మవిశ్వాసం కలిగించారు. మాతృభాషలో మాట్లాడవచ్చుగాని, తమిళ–ఆంగ్ల–హిందీ ప్రసంగాలుతప్ప రికార్డుకావట. అదిశాసనసభనిబంధనట. ఇటీవల మద్రాసు మేయరు (తెలుగు ముస్లిం) మద్రాసులో తెలుగు అనాదరణపట్ల ఆవేదన వ్యక్తపరుస్తూ మాట్లాడారు. మద్రాసు తెలుగుపాఠశాలలు అవసరమనికూడా వారన్నారు. ఆ మద్రాసులోనే తెలుగువానికి ఈ పరాభవం! తెలుగుదేశంలో తమిళుల ప్రాబల్యం కంటే, తమిళదేశంలో తెలుగుల పలుకుబడి–సంఖ్యరీత్యానేగాక, చారిత్రకంగాకూడా – ఎక్కువ. ఆంధ్రరాష్ట్రంలో దక్షిణ సరిహద్దున కొన్నిగ్రామాలుతప్ప, తమిళుల ప్రాబల్యంవున్న గ్రామాలేలేవు. తమిళనాడులో తెలుగు గ్రామాలనగానివి వందలాది వున్నవి. ఆస్తిపాస్తులు, వ్యాపార సాపారాలు, ఇల్లు వాకిళ్లలో కూడా ఆంధ్రులభాగం తక్కువకాదు. అట్లాంటప్పుడు, తెలుగుకు తగిన ప్రతిపత్తిని కలిగించకపోగా; ఎవరో ఒక సభ్యుడు తెలుగులో మాట్లాడడానికికూడా అర్హతలేకుండాపోవడం శోచనీయం. తమలో ఒకరైన తెలుగువారిపొత్తు పనికిరాని తమిళులు హిందీవారిని భాషోన్మాదులని నిందిస్తారు! తమిళులకంటే భాషా దురభిమానుల, దురహంకారులులేరని చాటుటకు యీ చిన్నసంఘటన చాలదా? కులమత భాషా సహనము; అల్పసంఖ్యాక కులమత వర్గాలకేకాదు, భాషా వర్గాలకుకూడా తగిన ఆదరణ, రక్షణ లేకుంటే ఈ దేశం నేటివరకె సమైక్యంగా వుండే వీలుండదు. భారతీయుణ్ణనేభావం నశించి, తాను పలానిరాష్ట్రం వాడిననో, భాషావాడిననేభావం హృదయాలలో చోటు చేసుకుంటే, ఈ భారతదేశానికి మోక్షమేలేదు. పార్టీలు, పార్టీ నాయకుల తలలు మరమ్మత్తు కాకుంటే ఈ జాతికి మనుగడేలేదు!

ఈ వారం విశేషాలు

బ్యాంకు రేటు తగ్గింది

మూడు సంవత్సరాల క్రితం బ్యాంకు రేటు 5 శాతం నుంచి 6 శాతానికి పెంచింది మన ప్రభుత్వం. ఇప్పుడు మళ్ళీ, 6 శాతం నుంచి 5 శాతానికి బ్యాంకు రేటును తగ్గించి కూర్చున్నది. అప్పుడెందుకు పెంచారో, ఇప్పుడెందుకు తగ్గించారో; అప్పుడు పెంచినందుకు మన ఆర్థికరంగం ఏమి బాగుపడ్డదో; ఇప్పుడు తగ్గించినందువల్ల ఏమి బాగుపడుతుందో ఆ భగవంతుడికే తెలియాలి. దేశ ఆర్థిక వ్యవస్థ పునరుజ్జీవనానికి దోహదం చేస్తుందని మన ప్రభుత్వం ఆశ. మన ఆర్థిక రంగానికి పట్టివున్న దుర్గతి యింత సులభంగా పోతుందని ఆశించడం మన వెర్రే.

ఏమైతేనేం ఈ బ్యాంకు రేటు తగ్గింపువల్ల బ్యాంకు డిపాజిట్ల పరిస్థితి కూడా తగ్గదా? డిపాజిట్లపై బ్యాంకులు అంత ఎక్కువవడ్డీ ఇస్తున్నా బ్యాంకులో డిపాజిట్ చేస్తామనే మనస్తత్వం మనవారికి కలగడంలేదు. మరి ఇప్పుడు ఆ వున్న రేటుకాస్త మరింత తగ్గి కూర్చుంటే ఇక బ్యాంకుల్లో 'సేవ్' చేసుకొనేదెవరు? చూద్దాం ఈ బ్యాంకురేటు తగ్గింపు ప్రభావం మనల్ని ఎక్కడకుతీసుకునిపోతుందో?

కచ్ దీవి– కచ్చాతీ దీవి

కచ్ దీవిపై జరిగిన, జరుగుతున్నగాథను చూస్తున్నాం, కొందరు మళ్లీ అంతర్జాతీయ కోర్టుకు పోవాలని వాదిస్తున్నారు. ఇదిట్లావుంటే యీ మూల దక్షిణపు కొట్టకొనన ఇండియా– సింహళాల మధ్య పాల్క్ జలసంధిలోవున్న కచ్చాతీ దీవిని సింహళం ఆక్రమించేసు కున్నదట. ఇండియా గుడ్లప్పగించి కూర్చుని, కల దెల్పుకుని హైకమీషనర్ల స్థాయిలో సంప్రదింపులకు దిగిందట. ఇదీ వార్త.

ఈ దీవి విడివి అరమైలు, వెడల్పు అరమైలు. దాదాపు నిర్జనమైనది. ఇసుకతప్ప మరేమీలేనిది. క్రిస్టియన్ మిషనరీలు పాక చర్చి నిర్మించుకున్నారట. ఏడాది కొకసారి జరిగే పండగకు రెండుదేశాల తీరాల నుండి ఎవరో కొంతమంది చేరుతుంటారట. భారతీయుల వలసను సింహళ ప్రభుత్వం నిషేధించిన తర్వాత ఆ నిషేధాన్ని వుల్లంఘించేదానికి కొందరు ఈ దీవిని మజిలీగా వినియోగించు కొంటున్నారని ఈ మధ్య అప్పుడప్పుడూ ఆ వలస నిరోధానికి సింహళ ప్రభుత్వం ఇక్కడకు సాయుధ పోలీసులను పంపుతుండేదట. ఎన్ని గొడవలున్నా సింహళం మన మిత్రదేశమే. అన్ని మిత్రదేశాల దృష్టిలో మనం క్రమంగా అలుసై పోతున్నాం. అఖరు క్షణంలో మిన్నువిరిగి మీదపడ్డట్టు మనం ప్రతిదానికీ వ్యవహరిస్తున్నాం!

కొత్తగవర్నరు

ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ పట్టం థానుపిళ్ళ పదవి కాలపరిమితిగత అక్టోబరులోనే అయిపోయింది. అయితే అప్పుడు ఆరునెల్లపాటు పొడిగించారు, అదీ ఈ నెలాఖరుకు అయిపోతుంది. పశ్చిమ బెంగాల్ మాజీముఖ్యమంత్రి పి. సి. సేన్ గారు మనకు కొత్తగవర్నరుగా రాబోతారని పొకవార్త. ఈ రోజుల్లో గవర్నర్ పదవులకు గిరాకీ ఎక్కడుంది రిటైరైన వృద్ధకాంగ్రెస్ జంబుకాలు బోలెడంతమంది వుండగా?

ఆంధ్రులు అష్టమం, అధమం

వివిధ రాష్ట్రాలకు కేంద్రం అందచేస్తున్న ఆర్థిక సహాయం గూర్చి సాక్షాత్తు ఆర్థికమంత్రిగారు అందచేసిన వివరాలు చూడండి. కేంద్రం రాష్ట్రాలకు 590 కోట్ల మేరకు అందచేసే సహాయంలో అన్నిటికంటే ఎక్కువ పొందుతున్నది ఉత్తర ప్రదేశ్. అష్టమస్థానంలో, అంటే ఇంకో విధంగా చెప్పాలంటే అధమ స్థానంలో వున్నది ఆంధ్రప్రదేశ్. జనాభా విషయం తీసుకున్నా, వైశాల్యం విషయం తీసుకున్నా, ఆంధ్రప్రదేశ్ మూడోస్థానానికి తగ్గకుండా వుంటే; ఆర్థిక విషయాల్లో మాత్రం ఎనిమిదోస్థానం! ఉత్తరప్రదేశ్‌కు 75.60 కోట్లు; మహారాష్ట్రకు 52.30 కోట్లు; మధ్య ప్రదేశ్: 48.60 కోట్లు, బీహార్: 48.30 కోట్లు, బెంగాల్: 46.10 కోట్లు, మద్రాసు:42.90 కోట్లు, రాజస్థాన్: 40.43 కోట్లు. అడుగునవున్న ఆంధ్ర ప్రదేశ్‌కు 37.30 కోట్లు.

భారత-పాక్ ప్రజలందరికీ ఆంగ్లేయుల వద్దైన!

చైనా అణుశస్త్ర సాధనను గూర్చి ఇతరులు ఎన్నో ఊహాగానాలు చేశారు. వాటి సారాంశం: చైనా లోకానికి అపాయ కరంగా పరిణమించింది.

ప్రస్తుతం చైనాయే తన అభ్యాసాన్ని గూర్చి లోకానికి తెలియజేస్తున్నది. మార్చి ఒకటవ తేదీన వెల్వడిన ఒక వార్తానంస్థ అందజేసిన వృత్తాంతం ప్రకారం మినిసే, అణుశస్త్రాలను అద్భుతంగా చైనా తయారు చేసింది. ఈ ప్రగతి (!)కి భయపడి రష్యా అమెరికాలు కలిసి చైనాను చుట్టుముట్టే ప్రయత్నం చేస్తున్నవట.

అది ఏమోకాని ఒకటిమాత్రం నిజం. చైనా అపాయమన్నంది, అణుశస్త్రహీన మైన సీమలను రక్షించడానికై అమెరికా-రష్యాలు కలిసి ఒక అభయపత్రాన్ని అందివ్వడానికి సిద్ధపడినవి. బ్రిటన్ ఇందుకు అనుకూలంగా వున్నది.

ఇట్టి ఒప్పందాన్ని ఇవ్వకుండా, తమ ప్రతిష్ఠయందు విశ్వాసంవుంచి అణుశస్త్ర నిషేధపు ఒప్పందంమీద అన్ని రాజ్యాల సంతకాలను పెట్టించవలెనని అటమిక్ క్లబ్‌లోని అగ్రరాజ్యాలు విశ్వప్రయత్నం

లోకవృత్తం

చేసినవి. ఆ ప్రయత్నం ఫలించలేదు. కడకు ఈ అభయపత్రానికి అంగీక రించినవి.

అగ్రరాజ్యాలకిది హెచ్చరిక. తమ హామీలను లోకం ఎందుకని వెంటనే విశ్వ సించలేకపోతున్నదో అవి గమనించ వలెను. అట్టి గమనిక జరిగిన పిదవ తదనుకూలంగా అవి ప్రవర్తించవలెను.

. . .

భారతదేశా..! అదర్శ ఒక విజయ



కిన్యా భారతీయులమీద దండెత్తిన బ్రిటిష్ ప్రధాని

మనుకొండి. మనం ఆ విషయంలో పట్టు బట్టినాము. కాని మరొక విషయంలో మనం దెబ్బతిన్నాము. కిన్యాలో నుంచి భారతీయులు ఆంగ్లసీమకు రాకుండా చేశారు.

బ్రిటిష్ పౌరసత్వం వీరికివున్నా, వీరిని రానివ్వడంలేదు. అందుకై ఒక చట్టం చేశారు. చట్టం రాకపూర్వం కొందరు అక్క డకు చేరినారు. అంతే. మిగిలిన వారికి అక్కడ తావులేదు. తిరిగి కిన్యాకు వచ్చే వీల్లేదు-ఇండియా లేక పాకిస్తానుకు వెళ్లక పోతే వారు 'గాలి'లో వుండవలసిందేనని కిన్యాప్రభుత్వ గృహమంత్రి ప్రకటించారు.

ఎవరికైనా, ఏ ప్రభుత్వాన్నయినా మనం నెత్తిన పెట్టుకోవలసిందేగాని మన ప్రభుత్వాన్ని లక్ష్యపెట్టి ఎవరూ ఏమీ చేయడంలేదు. మనవారే ఆ సీమలలో ఏకం కాలేకపోయిరని మనం భావించి పూరుకుంటున్నాము.

ఆంగ్లసీమలోని బుద్ధిమంతులు అనేకులు ఆంగ్ల ప్రభుత్వచర్యను గర్హించారు. వలుకుబడి గలవారు కొందరు దానిని నిర సించారు. లేబర్‌ప్రభుత్వం, టోరీల మద్దతు పొంది, ఇటువంటిపని చేయవచ్చునా అని లోకంలో అనేకులు ఆశ్చర్యపడుతున్నారు.

విల్సన్ విజ్ఞత, బ్రిటిష్ అంతరంగపు నిజస్వరూపం భారత-పాక్ యుద్ధంలో తెలిసింది. ఇప్పుడు ఆంగ్లేయులను నంకు చితంగా అభిమానించి భారత-పాక్ ప్రజలకందరికీ వద్దన జరిగింది.


భారతీయులలో మహాత్ములున్నట్లే, ఆంగ్లేయులలో ప్రాజ్ఞులున్నారు. మనం ఆ తాత్వికులను ఎంతవరకు అనుసరిస్తు న్నామో, ఆంగ్లేయులు ఆ ప్రాజ్ఞులమాటను అంతవరకే వింటారు.

ఆంగ్లేయులు విచిత్రమైనవారు!

. . .

ఈ లోకంలో కథ ఇట్లావుంటే ఆ లోకంలో, ఎర్రటి ప్రపంచంలో కథ మరొక విధంగా వున్నది. హంగరీ రాజ ధాని బుడాపెస్ట్‌లో సమావేశమైన కమ్యూ నిస్టు రాజ్యాల సభలో రుమేనియావైఖరి

—కొరవ 10వ పేజీలో



ఫిబ్రవరి 21వ తేదీ నాయుడుపేట సమీపంలో ట్రంకురోడ్డుమీద ప్రయాణం చేస్తూ ప్రక్కనున్న గుంటలోపడి తేలియాడుతున్న కారు.

ప్రయాణీకుల ప్రాణాలు బలిగొంటున్న మన హైవేస్‌శాఖ!

పై ఫోటో చూడంగానే పాఠకులకు పాతవిషయం జ్ఞాపకంరావచ్చు. దాదాపు రెండేళ్ళక్రితం గూడూరు-నాయుడుపేటల మధ్య పట్టగిరి దగ్గర, భయంకరమైన మలుపులు తిరిగి, నానారకాల గుబురు చెట్లతో కప్పివేయబడి పలురకాలరోడ్డు ప్రమాదాలకు ఆలవాలమై అనేకులను అల్పి దెంట్ల రూపంలో బలిగొంటున్న రోడ్డు పరి స్థితినిగూర్చి మేము రోడ్డు మలువుల పటంతోకూడా ప్రచురించిన సంగతి జ్ఞాపకంరావచ్చు. రోడ్డు మెలికలు సరి చేయలేకపోయినా, రద్దీగావుండే టాకీసు రహదారిగానట్టి కనీసం అడ్డంగావుండే చెట్లయినా కొట్టించివేస్తే ప్రమాదాలు అంత ఎక్కువగా జరిగే అవకాశం వుండదని సూచించివున్నాము. అది యీనాటికి జరగలేదు. ఆ ప్రమాదకరమైన రోడ్డు మెలికలా అట్లనేవున్నవి; కనుచూపుదూర కుండా అడ్డంగా దట్టంగావున్న ఆ గుబురు చెట్లూ అట్లనే వున్నవి. అది పోనిండి.

టాకీసు రహదారులను పరిపాలించే మన హైవేస్‌శాఖవారి మొద్దుబారిన తనా నికి మచ్చుతునకగా యింకో చిత్రమేయిది. నాయుడుపేటకు దక్షిణంగా మద్రాసు వైపు పాతమైలు దూరంలో గ్రాండ్‌ట్రంక్ రోడ్డుమీద యిరుకు తెనుకుగా వున్న వంతెనవద్ద గత 21 తేది పట్టపుడియుంగా జరిగిన కారు ప్రమాదానికి సంబంధించిన చిత్రమే పైన ముద్రించి వున్నది.

ఈ వంతెన సాక్షాత్తు గ్రాండుట్రంకు రోడ్డుమీద మల్లాంరోడ్డు కలిసే కూడలిలో వుంది. ఎక్కువగా మలుపుతిరిగిన తర్వాత కొన్ని అడుగుల్లోనే యీ ఇరుకు వంతెన వుంది. మలుపును సూచించే 'కాషన్' బోర్డుగాని, మలుపులో తెలుపు-నలుపు రంగులరాళ్లు నాటబడిగానిలేవు. ఇంత అపాయకరంగావుంది యీరోడ్డు వంతెన ప్రదేశం.

గత 21 తేది సాయంత్రం మద్రాసు నుండి వచ్చే పాతకారు అమాంతంగా రోడ్డు వదిలి, మలువు దగ్గర కాల్వలోపడి పోయింది. కాషన్‌బోర్డు - సూచనలేమీ లేనందున కొత్త డ్రయివరుకు ఐహా

—కొరవ 10వ పేజీలో

ప్రధానిపై 'కచ్' యుద్ధం!

మద్యనిషేధంపైమాత్రం అంగీకారం!

సాధారణంగా ప్రభుత్వం చెప్పింది కాదనటం ప్రతిపక్షంలోని విశేషం. కాని ఒకవిషయంలోమాత్రం ఒకరికంటె ఒకరు ముందున్నారు. ఏమిటాఅంశం? దేశభాష విషయామా, కచ్‌అవార్డు సందర్భమా లేక అలీనవిధానమా లేక సోషలిజమా లేక ప్రస్తుతరాజకీయ-ఆర్థిక నీతియా లేకకనీసం పాకిస్తాన్-చైనాలపట్ల అవలంబించవలసిన వైఖరియా లేక ఆటంబాంబు తయారీ విష యమా? అటువంటి ముఖ్యాంశములలో ఏకత్రాటిమీద నడిచి వీరు దేశాన్ని ఉద్ధ రిస్తే, ఇంకా కావలసినదేమున్నది? మన రాజకీయాలు ఇట్లా ఎందుకు మసల్చి వేదినవి?

వీరికి అంగీకారం కుదిరింది- మద్య నిషేధం విషయంలో. దానిని రద్దుచేయ వలెనని ప్రభుత్వంకంటె ప్రతిపక్షాల ఆవేదన అధికంగా వెల్లడియైనది. మన భాగ్యవశాత్తూ ఆ ప్రతిపక్షాలలోనే హిమాలయశిఖరానికి పోల్చదగిన (ప్రతి భలో, ప్రజ్ఞలో) నాయకులు ఈ 'ఆవే దన'ను అందించేవారున్నారు. ఇందులో అగ్రగణ్యులిద్దరు: రాజగోపాలాచారి, రామ మనోహరలోహియా.

లోహియా భౌతికదేహం శస్యమైనదని మేమెరుగుదుము. కాని ఆయన వెదజల్లిన భావాలు ఇంతలో తమశక్తిని గోల్పోవు. మద్యనిషేధానికి అనుకూలంగా అతి స్పష్టంగా పల్కిన దేశనాయకులలో ఆయన ఒక సుప్రసిద్ధుడు.

ఇక రాజాజీ హితోక్తిని వినండి ('స్వరాజ్య' 2 మార్చి 1968): "......

వారం వారం

కల్లుపోసి పేదలనుపీల్చి, ఆబాదీలో ప్రభు త్వం భాగం పంచుకోవడం సోషలిజమూ కాదు, గౌరవంగల ప్రభుత్వమూ కాదు. ఈ విధానంవల్ల అత్యధికంగా గాయ పడేది భాగ్యహీనులైన మన స్త్రీజనం. వారిపట్ల ప్రభుత్వం ఈవిధంగా వర్తించ రాదు."

ఆంధ్రప్రదేశ్ మద్యశాఖామాత్యులు శ్రీ వెంగళ్ళ సత్యనారాయణరావుగారు (మద్యనిషేధంకూడా వీరికి లోనైవున్నది) పై అభిప్రాయమే వ్యక్తమయ్యేటట్లు యిటీ వలనే బహిరంగసభలో ఒకచోట మదివి నారు. ఇది ముదావహం. ప్రభుత్వనీతి అందుకు భిన్నంగా వున్నమాట నిజమే. కాని, దానికి ఆయన ఏమిచేయగలడు? సమష్టి నిర్ణయాలుగదా మంత్రిమండలి తీర్మానాలు!

వీరివలెనే పలికి, పోరాడి, తనకు మించినతర్వాత మైసూరులో మానిని యశోధరమ్మ దాసప్ప ప్రభుత్వంమంది వైదొలగినది. ఆమెవర్యను ప్రశంసిస్తూ రాజాజీ యింకా యిలా అన్నారు: "ఆర్థి కంగా వచ్చిన ప్రతి వ్యామోహాన్ని యెది రించి శ్రీ సి. ఎన్. అన్నాదురై మద్యనిషే దాన్ని తిరగదోడలేదు. ఇందుకై ఆయన అత్యంత గౌరవనీయుడైనాడు. కేంద్రా నికి; రాష్ట్రాలకూ ఆదాయ విభజనలో వచ్చిన తేడాలవలన, ఆదాయాన్ని ఎక్కు వగా పొందడంకోసం కల్లు దుకాణాలను రాష్ట్రప్రభుత్వాలు తెరిచినవి. కల్లువలన ఒక రూపాయ ఆదాయం వచ్చిందంటే, తమ కుటుంబ జీవనాన్ని దక్కించుకోవ డానికి పేదలు వినియోగించవలసిన ఐదు రూపాయలను వారు పోగొట్టుకున్నారన్న మాట!"

బాగానేవుంది. కాని కావుసారా భక్తు లకు ఈ జ్ఞానవృద్ధుని జవాబేమిటి? వినండి: "దుర్మార్గులు (ఆంగ్లపదం Rascals - దే. ది.) దొంగసారాకాసి

—కొరవ 9వ పేజీలో

నెల్లూరు మునిసిపాలిటీవారి

టెండరు నోటీసు

★ ★ ★ ★

1968-69 సంగనకు అవసరమైన ఈ దిగువ వివరించబడిన సామగ్రి సప్లయి చేయుటకుగాను నెల్లూరు మునిసిపల్ సెక్రటరీవారిచేత 20-3-68 తేది సాయంత్రము 4 గంటలలోపు సీలువేయబడిన టెండర్లు స్వీకరింప బడును. అట్లు స్వీకరించబడిన టెండర్లు ఆ రోజు సాయంత్రము 4-30 గంటలకు హాజరైన టెండర్లుదార్ల సమక్షంలో విప్పబడును. నిర్ణీత టెండరు ఫారము - టెండరు షరత్తులతోసహా రూ. 2/- లు మునిసిపల్ ఖజానాలో చెల్లించినమీదట పొందవచ్చును. నిర్ణీత ఫారములో లేని టెండర్లు - టెండరు షరత్తుల ప్రకారం లేనిటెండర్లు ఆమోదింపబడవు. టెండరు పెట్టదలచువారు యీ క్రింద తపసరచిన టెండరు డిపాజిట్టు మునిసిపల్ ఖజానాలో చెల్లించి, సదరు రసీదులను టెండరునకు జతపరచవలయును. మిగతా విషయములు ఏవైనా కావలసినచో ఆఫీసు పనిచేయుకాలములో తెలుసుకొనవచ్చును.

వ. నెం.	సామగ్రిపేరు	టెండరు డిపాజిట్టు
(1)	మునిసిపల్ ఆయుర్వేద అనుపత్రులకు మూడి ఆయుర్వేద మందుదినుసులు సప్లయి చేయుటకు.	రూ. 200/- లు.
(2)	మునిసిపల్ యునాని అనుపత్రికి మూడి యునాని మందుదినుసులు సప్లయి చేయుటకు.	రూ. 200/- లు.
(3)	స్టేషనరీ సామానులు సప్లయి చేయుటకు.	రూ. 200/- లు.
(4)	టైప్‌రైటింగ్ సామానులు సప్లయి చేయుటకు.	రూ. 50/- లు.

—యం. వెంకటేశ్వరరావు, సెక్రటరీ-ఇన్‌చార్జి.

కావలి వ్యవసాయశాఖ సూచనలు

అన్నికాలాలలో, అన్నినేలలలో అద్భుత ఫలితాలనిచ్చే

ఐ. ఆర్.-8

సాగు పద్ధతులు- ప్రత్యక్ష అనుభవాలు

ఐ. ఆర్. 8 ఎక్కువవంటనిచ్చే క్రొత్త రకపు వరివిత్తనము. ఈ రకము వర్షము లకు, ఎండలకు తట్టుకొని బాగా వచ్చును. ఇది యితర క్రొత్త వరి రక ములకన్న తక్కువ ఎరువులతో ఎక్కువ వంట నిచ్చును. ఇది భోజనమునకుగూడా బాగున్నది. అని ఎక్కువమంది రైతులు వాడుతున్నారు. అన్నము బాగా కలసివచ్చును. గంజికట్టదు, చద్దిన్నము వుల్లాగ వుండును. దీంలో ఐరన్ మాంసకృత్తులుగూడ ఎక్కువగా కలవు. ఈ రకము మన పొలాలలో బాగా వచ్చునని మనరైతులే వండింది చెప్పు చున్నారు. ఇది త్రెషింగ్ నేటివ్ రకము కన్న ఒకటిన్నరరెట్లు అధికముగా వంట నిచ్చును.

ఈ వంట అన్నిరకముల నేలలలో బాగా వచ్చును. ఇసుక నేలలలోను, బంక నేలలలోను బాగా పైరగును. మంది సిటి వనతులుకలిగి, మురుగుపారు దలకల భూములలో వంట బాగుగా వచ్చును.

అల్లూరులోను, కోవూరులోను మన రైతులు ఈరకాన్నివండింది అన్నికాలాల్లో బాగావచ్చే రకమని చెప్పుచున్నారు. రెండవకారు సీజను అయిన జనవరి, ఫిబ్రవరి మానములలో ఎడగారు (వేనవి) సీజనులో యిది అత్యద్భుతముగ ఎకరమునకు 8, 4 వుట్ల ధాన్యము నిస్తుంది. మొదటివంట మే, జూన్ నెలలలోనే వేయవచ్చును. రెండవ వంట కాలములో జనవరి- ఫిబ్రవరి నెలలలో వేయవచ్చును. ఈ రెండు కాలములలో అల్లూరులోను,



కోవూరులోను ఈ వంటను వేసిన మన రైతులు ఈ రకము చాల మొండిరకమని, దీనికి చాల భవిష్యత్తు వున్నదని చెప్పు చున్నారు. ఎడగారులోను, మే, జూన్ నెలలలోను వేసిన పైరు ఎకరమునకు మూడు, నాలుగు వుట్లవరకు వంట నిచ్చు చున్నది. మొదటివంట కాలములో అలస్యముగ సెప్టంబరు, అక్టోబరు, నవంబరు నెలలలోకూడ ఈరకమునే వేయవచ్చును. అన్నిచోట్ల వేసినాకూడ ఎకరమునకు వంద ము గింజలిచ్చే మొలగొలుకుల కన్న ఎక్కువగ ఈ రకము ఎకరమునకు రెండున్నర వుట్లకు తక్కువ కాకుండ వంట నిచ్చును. కనుక యిది మనకు అన్ని కాలములలో వేయుటకు అనువైన రకమని రుజువైనది.

మే, జూన్ నెలలలో ఇందుకూరుపేటలో శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డిగారు వేసి ఎకరమునకు దాదాపు నాలుగువుట్ల వంతున వండించినారు. అల్లూరు రైతు, శ్రీ అల్లంపాటి రామిరెడ్డిగారు ఆగస్టులో వేసి ఎకరమునకు మూడున్నర వుట్లవంతున వండించినారు. కనుక మనరైతుల అనుభవము మీదనే ఈ వంటను అన్నికాలముల యందును వేయవచ్చునని తెలియుచున్నది. ఈ వంట మామూలుగా 130 లేక 135 రోజులలో కోతకు వచ్చును.

ఒక ఎకరమునకు 15 కె. జి. ల విత్తనములు నరిపోవును. ఈ విత్తనము లను 7 లేక 8 సెంట్లలో నారుపోసి పెంచ వలయును. ఈ నారుమడికి రెండుబండ్ల పశువుల ఎరువును వేయవలయును. విత్తనము పోయుటకుముందు 4½ కె. జి. అమ్మోనియమునల్ఫేటుగాని లేక 2 కె. జి. యూరియామగాని వేయవలయును. 10 రోజుల తరువాత మరల 4½ కె. జి. అమ్మోనియం నల్ఫేటు వేయవలయును. నారును 25 నుండి 28 రోజులలోనే తీసి నాటవలయును. 28 రోజులకు మించి ఎట్టి పరిస్థితులలోకూడ నారును వుంచరాదు. 20 నుండి 25 రోజుల నారుకంటె 25, నుండి 28 రోజులనారు బాగుగా పిలకలు పెట్టి వంట నిచ్చుచున్నదని మన అల్లూరు రైతులు అనుభవముమీద చెప్పుచున్నారు.

మన రైతు వద్దతుల ప్రకారమే పొల మును బాగుగా దున్నవలయును. అల్లూ దున్ననవుడు యెకరమునకు 170 కె. జి. సూపరు ఫాస్ఫేటును, 23 కె. జి. మ్యూరియట్ పొటాష్‌ను వేయవలయును. నాటుటకు ముందు యెకరమునకు 100 కె. జి. అమ్మోనియం నల్ఫేటుగాని లేక 45 కె. జి. యూరియాగాని వేయవలయును.

25 లేక 28 రోజుల నారును 5×5 లేక 6×6 అంగుళముల దూరమున రెండు మొక్కల వంతున నాటవలయును. అల్లూరులో పండించిన మనరైతులు 6×6 అంగుళముల దూరమున నాటిన దాని కంటె, 5×5 అంగుళముల దూరమున నాటిన వంట ఎక్కువ పిలకలుపెట్టి ఎక్కువ వంట నిచ్చుచున్నదని చెప్పు చున్నారు. ఈ నారు మన రాగి నారు లాగ దుబ్బుగావుండితొందరగా నాటుకొని, బాగా పిలకలుపెట్టి మంది వంట నిచ్చు దున్నదనిచెప్పుచున్నారు. కాళహస్తిలో శ్రీ వుప్పులపల్లి వెంకటరామరెడ్డిగారు డిశంబరు 11 వ తేదిన నారు నాటినారు. అ రోజు రాత్రి, 12 వ తేది 8 దుక్కుల భారీ వర్షము కురిసినది. చేనుఅంతా నీటితో చెరువులాగ నిండిపోయినది, 4, 5 రోజులకు గాని సిరుతీయలేదు. అదినమేనాటిన పైరును అంత వర్షము ముందుకొని వచ్చి నప్పటికి నారుమాత్రముచెడిపోక పూర్తిగా నిలదొక్కుకున్నది. ఈపైరు ఎంత మొండి పైరో ఈ విషయము మనకు తెలియచెప్పు చున్నది.

అనెమడుగులో శ్రీ లింగారెడ్డి బాల కృష్ణారెడ్డి ఐ. ఆర్. 8 వరిని అక్టోబరు నెలలో నారు పోసి నవంబరు మొదటి వారములో నాటినారు. వర్షాధారము చెరువుగనుక చెరువులో సిరులేక చెరువు యెండిపోయి నాటినపిదప 20 రోజుల

—కొరవ 8 వ పేజీలో

ఐ. ఆర్. -8 సరాసరి ఫలితాలు

జిల్లాలో వివిధసీజన్లలో ఐ. ఆర్. 8 సాగుచేసినవ్యక్తు వచ్చిన ఫలితాల సరాసరి ఈ విధంగావున్నట్లు వ్యవసాయశాఖవారి నమాదారాన్నిబట్టి తెలుస్తున్నది. ఇది సరాసరి (average) మాత్రమే. వ్యక్తిగతంగా తీసుకున్నవ్యక్తు కొందరికి ఎక్కువ ఫలితం వచ్చివుండవచ్చు; కొందరికి తక్కువవచ్చివుండవచ్చు. కాని మీఅదనులో అయినా మందివలికాన్ని యిస్తుందనేది, అన్ని అదున్నకు అనుకూలమైన పైరనేది గమనింద వలసిన విషయం-

వారుపోసిన నెల	నారువాటిన నెల	కోసిననెల	ఎకరాకు సరాసరి కిలోలు	ఎకరాకు సరాసరి బస్తాలలో
ఫిబ్రవరి-మే	జూన్	ఆగస్టు-సెప్టంబరు	3,153	42
జూన్	జులై	అక్టోబరు	2,100	28
జులై	ఆగస్టు	డిసెంబరు	1,997	26.6
ఆగస్టు	సెప్టంబరు	డిసెంబరు-జనవరి	1,898	25.3
సెప్టంబరు	అక్టోబరు	జనవరి	1,423	19
అక్టోబరు	అక్టోబరు నవంబరు	ఫిబ్రవరి	1,965	26.2

మంది వర్షాకాలంలోవేసినా 1 వుట్టి 15 బస్తాలు వంట వచ్చిందన్నమాట!

రైతులకు సమాచారం

భూగర్భ జల పరిశోధన

శ్రీ కాకాణి రమణారెడ్డిగారి మూలంట పొగాకు పైరును గూర్చి చాలమంది వ్యక్తుల వర్షం కురిపిస్తున్నారు. జిల్లాలో తొలిసారిగా వారు సాగించిన భూగర్భ జల పరిశోధన గూర్చిన వివరాలు ఇవి-

● వాటర్ డివైనర్ (జల పరిశోధకుడు)- ఎ. పాండియన్, 41 కచేరి రోడ్డు, మైలాపూరు, మద్రాసు-4 -ను తీసుకొనివచ్చి, తన క్షేత్ర భూగర్భంలో ఏ ప్రదేశంలో సిళ్ళు పడేది నలుపు తీసుకున్నారు.

● వారి నంపూ ప్రకారం, పవర్ డ్రిల్లరును తీసుకొచ్చి, జలపరిశోధకుడు సూచించిన ప్రదేశాలలో ప్రయత్నించాడు. ఈ పవర్ డ్రిల్లరు అగ్రికల్చరల్ ఆఫీసు స్టాండు ఇంజనీరు, నెల్లూరువద్ద వుంటుంది. దానికి ముందుగా దరఖాస్తు పెట్టుకోవలసి వుంటుంది; జిల్లాకంకాకాపి ఒక్క పే వొకటి వున్నట్లుంది!

● పవర్ డ్రిల్లరుతో బోర్ చేసిన తర్వాత సిళ్ళు ఏమాత్రం పడేది పరీక్ష చేసుకొనుటకు విద్యుచ్ఛక్తి కావాలె; అంటే 440 కె. వి. లైను కావాలె. విద్యుచ్ఛక్తి శాఖను పట్టుకొని, తంటాలుపడి, దానికి

—కొరవ 9వ పేజీలో

ఆలూరు జిల్లాముసబుగారి కోర్టులో

E. P. No. 34 of 1967 in O. S. No. 44 of 1966.

మాగం చిన్నహనుమప్ప .... — డిక్రీహోల్డరు.

పాతరెడ్డి లింగప్ప .... — జెడ్జిమెంటు డెట్టరు.

వేలము ప్రకటన:-

ఇందువల్ల యావన్మందికి తెలియపరచడము ఏమనగా:-

యీ క్రింది షెడ్యూలు దాఖలా వ్యక్తివాదియొక్క స్థిరాస్తిని పై కోర్టు వారు వాదియొక్క ఋణీని రాబట్టుకొనుటకుగాను తమ కోర్టు ఆవరణలో 3-4-68 తేది వగలు 11 గంటలనుండి బహిరంగముగా యీలం వేయు దురు. యిష్టమున్నవారు పై కోర్టువారి వేలములో పాల్గొని కోర్టువారి నిబంధనలకు లోబడి నవాలు చేయవచ్చును. పై నెంబరులోని డిక్రీదారుకూడా ఇ. పి. నెం. 33/68 ను వేసి వేలములో తాను పాల్గొని నవాలు చేయుటకు పై కోర్టువారికి మనవి చేసికొన్నాడు.

——— షెడ్యూలు ———

కర్నూలు ది. డి. అలూరు న. ది. డి. కు చేరిన అలూరు తాలూకా, దింతకుంట గ్రామం సర్కారువుంజ భూముల వివరములు:-

వ. నె.	న. నెం.	విస్తీర్ణం ఎ.గు.	హెక్టారు	వాది కిమ్మతు	అమీనా కిమ్మతు	సర్కారు నవాలు
(1)	139	2-47	0.998	400/-	500/-	600/-
(2)	140-B	6-57	3.352	60/-	1200/-	300/-

సూచన:- 11-7-1959 తేది 2-వ అయిటంఅస్తి వాదిపేరట రూ. 1250/- కు వడ్డిధర 100-కి నెల 1-కి రూ. 1-50 పైనల బాకీ యిప్పులాగున ఒప్పుకొని 1959 సంవత్సరపు 1408 నెం. గా వాల్యూ 338 వుట 121-లో అయ్యరం చేయబడివున్నది. కనుక పై 2-వ అయిటము అయ్యరమునకు లోబడి అమ్మబడును.

—వి. శ్రీరాములు - వాది అడ్వకేటు - అలూరు.

డిప్యూటి డైరెక్టరు ఆకాంక్ష

ఐ. ఆర్.-8 వరిపైరు జిల్లా మెట్ట ప్రాంతాలకు వరప్రసాదిని కావాలె!

వ్యవసాయశాఖ డివ్యూటీ డైరెక్టరు శ్రీ ఎ. సుబ్బరాజు గారిని మొన్న కలసుకోవడం తటస్థించింది. తొంభై నిమిషాలసేపు వారితో వుంటే, తొమ్మిది నిమిషాలు వున్నట్లు కూడా లేదు. చెప్పుంటే చినా లనిపిస్తూనే వుండినది. సంభాషణ అంత అనక్తి జనకంగా, జిజ్ఞాసాపూర్వకంగా వుండినది. వారు వ్యవసాయశాస్త్ర విజ్ఞాన మని కావడమే కాదు; వ్యవసాయంలో వారికి స్వంత అభిప్రాయాలు, అభినివేశాలు, అకాంక్షలు ఎన్నోవున్నాయి. అంత వుత్సాహంగా విషయ వరిశీలనజేసే అధికారి లభించేనరికి, నాకూ వండుగలాగా వుండినది.

రాజుగారు అమెరికాకు పోయి అచ్చటి వ్యవసాయ వద్ధతులను వరిశీలనచేసి వచ్చినవారు. దాదాపు 13 జిల్లాలలో పని జేసినవారు. నెల్లూరుజిల్లా బుచ్చిరెడ్డిపాలెం రైస్ రిసర్చి స్టేషనులోకూడా కొద్దికాలం పాటు వుండినవారు. వచ్చిన గోదావరి జిల్లాలోవున్నవ్యక్తు ఆ జిల్లా వ్యవసాయ దర్శిణంగా ఒక ప్రామాణిక గ్రంథాన్ని తయారుజేసి, దేశంలోనే అలాంటి కృషికి శ్రీకారం చుట్టినవారు. వారితో మాట్లాడు తున్నవుడు నా కనిపించింది- రాజుగారు శేవలం వుద్యోగంకోసం, జీతంకోసం వ్యవసాయాధికారిగా వున్నవారుగా కన వడలేదు; తాను వుద్యోగంలోవున్నందుకు రైతాంగానికి ఏదో జేయాలనే తావత్రయం వారిలో ఆణువణువునా ద్యోతక మవు తుంది. జీవంలేని వ్యవసాయశాలలో ఇలాంటి వుత్సాహవంతులు, సేవాపరులు వుండడం నిజంగా గర్వించదగిన విషయమే.

నెల్లూరు జిల్లాకు సంబంధించి కూడా ఒక వ్యవసాయదర్శిని అవసరమని గత వారం మేము నూచించాము. ఆ అభిప్రాయం రాజుగారి మనసుకు నాటివట్టుంది. వారి మాటల ధోరణిబట్టి, అలాంటి ప్రామాణిక గ్రంథ రచనకు పూనుకోవాలనే అభిలాష వున్నట్లు అర్థమైంది. ఐ. ఆర్- 8, సంకర నవ్జ సాగుకు సంబంధించి కావలి జిల్లా వ్యవసాయ శాఖాధికారి ప్రకటించిన కరపత్రాలను చూపించి; బుచ్చి, ఇందుకూరుపేట నమితుల్లో కూడా ఇటువంటి సారవ్యతం రైతుల కందివ్వడం చని వారు చెప్పారు. జిల్లాకంతటికీ వుపకరించగల, రైతులకు మార్గదర్శకం కాగల, కొత్వత ప్రయోజనకారి కాగల గ్రంథం తయారు చేయడంలో వారు శ్రద్ధవహించగలరనే ఆశిస్తాము. భూగర్భజలాకు సంబంధించి తప్ప; వరి గిరి వగైరా అన్నిటిల్లో రాజుగారు ప్రత్యేక పరిశోధన చేసినవారు కావడం, ఈ కృషికి ఎంతైనా వుపకరిస్తుం దని మా అభిప్రాయం.

రాజుగారు జిల్లాలో ప్రస్తుతం ఐ. ఆర్.-8 వ్యాప్తివట్ట ప్రత్యేకకృషి చేస్తున్నట్లుంది. వారు నెల్లూరుకు వచ్చి ఎంతోకాలం కాలేదు; జిల్లా పరిస్థితులను వంటల తీరును పూర్తిగా అవగాహన చేసు కున్నట్లేవుంది. ఐ. ఆర్.-8 వేసిన ప్రతి

—కొరవ 9 వ పేజీలో

నెల్లూరు వచ్చిపోయిన విలేకరి

సెంట్రల్ బ్యాంకు ఎన్నికలు "స్టే"

నెల్లూరు సెంట్రల్ బ్యాంకుకు 21 మంది డైరెక్టర్లకుగాను, 5 డైరెక్టర్లస్థానాలు -డివర్స్ పొసైటీలు; నూళ్లూరు పేట, కావలి, కనిగిరి, పొదిలి తాలూకా స్థానాలకు పోటీ ప్రకారాజాలోగానే వుండింది.

8 వేది వుదయం 10 గంటల ప్రాంతాని కల్లా నామకారుంతో కరకరమంటూ బ్యాంకు కిటకిటలాడిపోతుండినది. బ్యాంకు ఎన్నికలు జరగనీయకుండా హైకోర్టు 'స్టే' తెచ్చారనే 'వూరు' వుదయాన్నకల్లా వ్యాపించింది; కాని ఎవరికీ ఏ అధికారిక మైన వివరమూ అంతుబట్టలేదు. 11 గంట లైంది, బ్యాంకు ముద్దె మీదకు నామకార వోటర్లంతా 'క్యూ' సిస్టమ్‌లో చేరుకున్నారు; పోలింగుప్రారంభమైంది. 11-30 కల్లా హైదరాబాదునుంచి దడ బుడ మంటూ కార్లో మైపాడు తిక్క వరి వు బల్లయ్య దిగాడు. పైకి జరజరమనిపోయి, హైకోర్టు ముద్రవున్న వొకాగితం ఎలక్షన్ ఆఫీసరైన ఆయింట్ రిజిస్ట్రారుకు అందించి నట్టున్నారు. ఆ ఆఫీసరు శ్రీ సూర్యనారాయణగారు 11-45 కల్లా కిందకుదిగినచ్చి హైకోర్టు 'స్టే' ఆర్డరు దృష్ట్యా ఎలక్షన్లు నిలిపేస్తున్నానని ప్రకటించారు. ఇదీ నంగతి.

స్టే నిమిత్తం హైకోర్టులో రిట్ వేసింది అత్మకూరు కాననవట్టడు శ్రీ ఏ. రామచంద్రారెడ్డి; సి. హనుమారెడ్డిగారలు. అపిడవిట్‌లో వీరు చూపిన ఆరోపణ ఏమిటి? అ. ప్ర. నవకారచట్టం రూల్ 22 (1) ఎ. ప్రకారంగా ఎలక్షన్లు జరిపించాల్సింది రీజినల్ ఆయింట్ రిజిస్ట్రారుగారు; లేదా మరే ఆయింట్ రిజిస్ట్రారైనను. నవకార వంఘాల ప్రతినిత్తికి, రాష్ట్రాంగ వట్టానికే యిది విరుద్ధమైన రూలు-అనేది వీరి వాదన. వాదనచేసి స్టే తెచ్చిన హైకోర్టు ఇడ్వకేటు-శ్రీ నూకల పాటి నుబ్బారెడ్డి. స్టే యిచ్చిన జడ్జిలు శ్రీ బసిరెడ్డి, పాంబళివరావుగారలు.

రిట్ విచారణకర్వాతగాని మళ్లీ ఎన్నికలనేమాట వుండకపోవచ్చు.

బ్యాంకు ఐ. ఎ. ఎస్. అధికారు శ్రీ పేములగార్ని బదిలీచేశారు-ఈ ఎన్నికలు సరిగా జరిగిపోతాయనే దృష్టితో. శ్రీ పేములా చెడ్డపేరు తెచ్చుకోకుండా యీ రాంపిలోనుంది బయటపడ్డారు.

కావలి ఎన్నికలు

మునిసిపల్ ఎన్నికలలో 54 మంది వువసంహరించుకోగా, రంగంలో 53 మంది మిగిలారు.

కెప్ట్, కైటు కమ్యూనిస్టులు; జనసంమీ యులు; అయ్యవరెడ్డిగారి కాంగ్రెసు ఒక పైంది. మిగిలినవారంతా ఒకటి. అంటే జనరల్ ఎన్నికలలో పొత్తులు ఎత్తులే ఇప్పుడూ కొనసాగుతున్నా యన్నమాట.

ఒక వర్గంలో చేర్మెన్ అభ్యర్థులు ముగ్గురున్నట్టున్నారు- తోట రామమూర్తి, బుర్రా రామవరెడ్డి, చక్క నత్యనారాయణ గుప్త.ఇంకోవర్గంలో నూనె సుబ్రహ్మణ్యం, వంటేరు రమణారెడ్డి గారలు వున్నట్టుంది.

బ్యాంకి ఎన్నికలవల్ల మునిసిపల్ ఎన్నికలు లంకవేసి లందుకోలేదు. ఇక వుండబోతుంది నందడంకా. సమగ్ర నమీక్ష మరువారం.

మరణాలు

డాక్టరు మహాదేవయ్య

డాక్టరు అల్లాడి మహాదేవయ్య 6 వేది సాయంత్రం హృద్రోగంతో మరణించారు. వారి వయస్సు 72 సంవత్సరాలు. నిండు సేవావరాయణి శ్రీమతి అన్నపూర్ణమ్మ వీరి నతీమణి. ఐదుగురు కొడుకులు, ఐదుగురు కుమార్తెలు-అందరూ విద్యాధికులు-వీరి సంతానం

శ్రీ మహాదేవయ్య నెల్లూరులో మొదటి ఎం. బి. బి. ఎస్. డాక్టరు. 46 వీళ్ళుగా వైద్యరంగానికి అంకితమై, కన్యకలాన్నతి ద్వారా వ్యసూతి చికిత్సలో అగణితమైన సేవజేసినవారు శ్రీ మహాదేవయ్య. మిత భాషణమే భూషణంగా భాసించినవ్యక్తి. వివాదరహితుడుగా, అజాత శత్రువుగా, నర్వప్రియుడుగా, అజ్ఞాతకినరోగ సేవకుడుగా పిన్న పెద్దల గౌరవాన్ని అత్యంతంగా పూరగొన్నవ్యక్తి. తన ధర్మపత్నిని నంమసేవకు అప్పగించిన విశాల వుదార హృదయుడు. వారిమరణం నెల్లూరు వైద్యరంగానికి తీరని కొరత.



స్వర్గీయ గునుపాటి వెంకటసుబ్బమ్మ

బంగారువంటగా నంకానాన్ని కలిగిన తమదల్లనికల్లిన్నతిదివ్నంగా వీడ్రైనా నంస్థను నెలకొల్పడం వుచితంగావుంటుందని శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డి సోదరులకు విజ్ఞప్తి చేస్తున్నాము. ఉన్నతస్థితిలోవున్న అన్నతమ్ములు ఆర్దురూకలిస్తే, ఒక పెద్దనంస్థనే నెలకొల్పవచ్చు. అది విద్యానంస్థకావచ్చు, వైద్యనంస్థ కావచ్చు- వీడ్రైనా ఒకదానికి ప్రకటన ఇరుగుతుందని ఆశిస్తాము.

మహాదేవయ్యగారు ఆదార్య మామిడిపూడి వెంకటరంగయ్య అల్లుడనే విషయం పాఠకులకు తెలను. మహాదేవయ్యగారి కుటుంబానికి మా గాఢ సానుభూతి తెలియజేస్తున్నాము.

మహాదేవయ్యగారి మరణానికి సానుభూతిగా విశ్వభారతి ఇంగ్లీషు మీడియం మిడిల్ స్కూలు, శ్రీ కస్తూరిదేవి విద్యాలయం 6 వేది మూయబడినవి.

మామిడిపూడి రామకృష్ణయ్య

ఆదార్య వెంకటరంగయ్యగారి తమ్ముడు, న్యాయవాది, తేజస్వి శ్రీ రామకృష్ణయ్య క్యాన్సర్ వ్యాధికి గురియైవుండి, మొన్న 6 వేది దివంగతులైనారు. వారి వయస్సు 73 సంవత్సరాలు.

శ్రీ రామకృష్ణయ్య రామాయణాన్ని నులభగ్రాహ్యంగా, రనస్ఫోరకంగా వచన రచన చేశారు. శ్రీమద్భగవద్గీతామృతాన్ని కూడా రచించారు. రెండూ బృహద్గ్రంథాలే. రామకృష్ణయ్యగారి కుటుంబానికి; ఒక్క లోటా వ్యవధిలో వొకవైపు అల్లుణ్ణి, ఇంకోవైపు తమ్ముణ్ణి పోగొట్టుకున్నందుకు శ్రీ వెంకటరంగయ్యగారికి మా సానుభూతి తెలియజేస్తున్నాం.

నారాయణరెడ్డి

కోవూరు శ్రీ సన్నపరెడ్డి నారాయణ రెడ్డిగారు గత 29 వేదినాడు హఠాత్తుగా గుండెపోటువచ్చి ప్రాణి కాలంలో మరణించారు. మగ్గురు వుత్రులూ విద్యావంతులై వున్నతోద్యోగాల్లో వున్నారు. రామవరెడ్డిగారు కాలేజి లెక్చరరు; చంద్రశేఖరరెడ్డిగారు రూర్కెలాలో వున్నతశ్రేణి ఇంజనీరు; మోహనరామరెడ్డి వరిగొండ డాక్టరు. కోవూరు కావువిడి చుట్టుప్రక్కల బంధుమిత్రులందరికీ నుదడిగావుండిన నారాయణరెడ్డిగారి మృతికి మా సానుభావం.

రిజిస్టరు నోటీసు

ఆనవరి 26 వేది నంచికలో ప్రకటించబడిన 'రెండేళ్ళ కాలానికి ఇరవైఐదువేల బహుమతి' అనేవార్త పాఠకులకు ఖ్యాతక ముందనే అనుభవంలోనికి వచ్చివుంటుంది. దానికి నంబంధించి డి. కోటయ్య అనే అయన మాకు ఒక రిజిస్టరు నోటీసు యిప్పించారు. అ వార్త ప్రచురించవున్న మా. బి. ఎవరు? ఆ మా. బి. నదరు కోటయ్య కాదుగదా?- అనేది వారికి కావాలట. మా. బి. అంటే మా విలేఖరి అని; మా విలేఖరి అంటే మా విలేఖరేనని. ఆ కోటయ్య మా విలేఖరి కాదని స్పష్టం చేస్తున్నాము. నరేనా!

కరేడులో ఎన్నిక- నెల్లూరులో దౌర్జన్యం

కరేడులో పంచాయితి ఎన్నికైతే, నెల్లూరులో దౌర్జన్యమా!

న్వర్గీయ లింగారెడ్డి రామకృష్ణారెడ్డి స్థానానికి 27 వేది జరిగిన ఉపఎన్నికలో రామకృష్ణారెడ్డిపార్టీ అభ్యర్థి లింగారెడ్డి ధర్మారెడ్డి ఓడిపోయి; 50 ఓట్ల మెజారిటీతో ప్రత్యర్థి పెళ్లేటి వెంకారెడ్డి గెల్చాడట. ఎన్నికరోజే నెల్లూరునుండి బాడుగ సైన్యం దిగుమతి చేయబడిందని, కాని పీరభసా జరగలేదని ఒకరు వ్రాస్తున్నారు. ఇది ఇట్టావంటి ఎన్నికానంతరం, 29వేది,ప్రత్యర్థివర్గానికిచెందినఎస్.ఉస్మాన్ సాహెబు, కె. కృష్ణారెడ్డిగారలు నెల్లూరులో శేషమహల్ సినిమాకుపోయి తిరిగి వస్తుంటే, వారిపై వీధో వినరివేశారని, అది ఉస్మాన్‌సాహెబుకు తగిలిందని; ఆ నమయంలో ప్రక్కన రామకృష్ణారెడ్డి ఐన్‌ర్వెన్‌కుచెందిన ఇద్దరు నారర్లు వుండినారని; దానిగురించి రామకృష్ణారెడ్డి వర్గీయులే ఎన్నికకక్షతో వీరిచేత దౌర్జన్యం జరిపించారంటూ పొలిన్‌రిపోర్టు కాంది, విచారణలోవుంది.

పల్లెటూరి ఎలక్షన్‌కక్షలు ఈ విధంగా టవున్ ప్రతీకారాలకు దారితీస్తే, ఇక ఎవ్వరికీ రక్షణవుండదు. ఈ అనుచితకార్యానికి ఎవరు పాల్పడినా గర్హనీయమే అవుతుంది. కరేడువానుల రిపోర్టుకు నంబంధించి పొలిన్ గట్టి చర్యతీనుకోకుంటే, ఇలాంటి దున్నంపటనలు ఇంకా పెరిగిపోవమ్మ.

నెల్లూరు బజారు

మొలగొలుకులు 8¾ క్వి (వుట్టి)

,,	పాతవి	640-00
,,	కొత్తవి	520-00
జి. వి. 24	,,	550-00
శేనర్లు	,,	500-00

కూనిరాగాలు

(6 వ పేజీ కొరవ)

అయ్యగారి అనుచరుల పొగాకు డబ్బులాగే, యిదీ వొకవి అనుకోవల్సి వస్తుందిప్పుడు. పిమిబో మనదేశంలో వొకవైపు దేనికి డబ్బులేదో అనే గోడు అయితే; యింకో వైపు డబ్బువుండి దేనికి వినియోగం కావడంలేదో అనే గోల. ఎప్పుడు మనమిక బాగుపడేది!

"బింకార్" వారి వాయిదాలస్కీము "A"



అంధ్ర గవర్నమెంటు అప్రూవుడ్

ఒక సంవత్సరం గ్యారంటీ

ఏ పూరివారైనమ ఈ స్కీములో చేరవచ్చును. 50 నుండి 60 మందివరకు మెంబర్లుగా వుందురు. మెంబర్లు కాదలచినవారు మొదటి వాయిదా రు. 500/- లు చెల్లించి, తదుపరి ప్రతినెలా రు. 400/- లు చొ॥ 4 వాయిదాలను - 6-వ వాయిదాకు రూ. 100/- లు మాత్రమే చెల్లించవలయును.

ప్రతినెల "డ్రా" పద్ధతిలో బహుమతిగా ఇంజన్లు.

బహుమతి పొందినవాడు తదుపరి వాయిదాలు చెల్లించనవనరంలేదు.

బహుమతిరాని దిగతావారికి అఖరులో ఇంజన్లు యివ్వబడును.

50 మంది మెంబర్లు కాగానే "డ్రా" ప్రారంభించబడును.

పూర్తివివరములకు:- (మీ అడ్రసునువ్రాసిన 15 పై. కవరు పంపండి.)

భవానీ ఇండస్ట్రియల్ కార్పొరేషన్,

Grams : BINCOR రంగనాయకులపేట-నెల్లూరు. Phone : 459 Ex.

శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామివారి

*** బ్రహ్మోత్సవములు ***

కొండబిట్రగుంట,

(కావలి తాలూకా - నెల్లూరుజిల్లా.)

మార్చి నెల 9 తేది నుండి 15 తేది వరకు

బ్రహ్మాండముగా జరుగును.

13, 14, 15 తేదులలో ప్రత్యేక ప్రోగ్రాములు కలవు.

భక్తులు విచ్చేయ ప్రార్థన.

బొజ్జా రామసుబ్బారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

కోర్సపాటి గోపాలరెడ్డి, చైర్మెన్-ట్రస్టుబోర్డు.

మా తండ్రి

శ్రీ సన్నపురెడ్డి నారాయణరెడ్డిగారు

29-2-68 తేది రాత్రి కోవూరులో దివంగతులైనారు.

●

వారి ఉత్తరక్రియలు

11-3-68 తేది సోమవారము జరుగును.

బంధుమిత్రులు తెలియకోరుతాము.

సన్నపురెడ్డి రాఘవరెడ్డి (ఎం. ఎ.)
,, చంద్రశేఖరరెడ్డి బి. ఎస్సి. (మెట్లర్జీ)
,, మోహనరామరెడ్డి ఎం. బి బి. ఎస్.

నవోదయ టోర్నమెంట్సు - మైపాడు

తెలుగు నూతననంవత్సర నందర్భమున నెల్లూరు జిల్లాకా, మైపాడు గ్రామములో 29-3-68 తేది నుండి 1-4-68 తేది వరకు జిల్లాస్థాయిలో బాల్‌బ్యాడ్‌మింటన్ (డబుల్స్, సైవ్స్) మరియు చెకుసుకు అబ్‌పోటీలు నిర్వహించబడును. వివరములకు:-

ఆర్గనైజింగు సెక్రిటరి,

నవోదయ టోర్నమెంట్సు - మైపాడు పోస్టు - నెల్లూరుజిల్లా.

కూ ని రా గా లు

ఎందుకూపనికిరాకుండావున్న 2½ లక్షలడబ్బు

గతమాసం జమీన్‌రైతులో పాక పాఠకుడు 'దానహాలు దుస్థితి' ని గూర్చి హృదయ విదారకమైన లేఖ వ్రాశారు. పాఠకులు చదివే వుంటారని భావిస్తాము. పాఠకులతోబాటు, దాన్ని చదవావల్సిన వారుకు శ్రీ ఆర్. ఎల్. రెడ్డిగారు కూడా చదివారు. వారిప్పుడు దానహాలు దావుడేలు తిప్పిదిద్ది, కనీస వసతులైనా వెంటనే కల్పించాలని ఆలోచిస్తున్నారు. దానహాలు ఇక త్వరలోనే బాగుపడుతుందని, కొత్తముస్తాబు చేసుకొని కళకళలాడుతుందనే ఆశ రేరేపలాడుతున్నది. చిరిగిపోయిన వర్ణచిత్రాన్ని శ్రీ టి. వి. ఎస్. శర్మగారిచేత గీయించాలనుకుంటున్నారు.

ఆయన పాకవిషయం తెల్సారు-40 ఏళ్ళక్రితం జిల్లాలో మోపూరు వాస్తవ్యులు రేబాల కోదండరామరెడ్డిగారిపేర పాక ధర్మసంస్థ ఏర్పడ్డది-ఆర్. కె. చారిటీస్-అనే పేరుతో. 60 ఎకరాల పొలం వుంది. ఈ నాటికి 2½ లక్షల రొఖం బ్యాంకులో వుంది. ఇంత ఆస్తి ఏ ప్రయోజన కార్యాలకు వినియోగం కాకుండా పడి మూల్గుతున్నది!

గతంలో టి. బి. హాస్పిటల్ వార్డుకు 30 వేలు, అల్లూరు హైస్కూలుకు 10 వేలు, కస్తూరిదేవి విద్యాలయానికి 8 వేలు ఇవ్వడంతప్ప యిప్పటిదాకా యింకేమీ జరగలేదు. మోపూరులో రామమందిరం, శైవదేవాలయం యీ ధర్మసంస్థవారే నిర్వహిస్తున్నారు; శ్రీరామనవమినాడు ప్రతియేటా పేదలకు పిదో వస్త్రదానం జరుగుతుంటుంది. అంతే. దాదాపు 5 లక్షల ఆస్తి వున్న యీ ధర్మసంస్థ చేయతగినపనులు యింకేమీలేవా?

ఈ ధర్మసంస్థను నిర్వహిస్తున్న ఏడుగురు ట్రస్టీల్లో ఇప్పుడైదుగురేవున్నారు; ఇంకిద్దర్ని ఎన్నుకోవాలంటే 15 మందితో కూడిన జనరల్‌బాడీ ఎప్పుడూ సమావేశం కాదు; సమావేశం పిలిస్తే 'కోరం'కాదు! ఇట్లాపడివున్నది యీ సంస్థ ఎందుకూ కొరగాకుండా.

దానహాలు వెనుక కళ్యాణమందిరం, వేరేగా గదులు వగైరాలు నిర్మించి; ఇంకా అనేక వసతులను సమకూర్చేదానికి, ముందు చెట్లు చేమలు పెంచి పాక చిన్న ఆరామంగాచేసేదానికి ఆ ధర్మసంస్థ వారి నుండి కొంత ధనంవస్తే ఎంతో వీలవుతుంది అంటారు శ్రీ ఆర్. ఎల్. రెడ్డి. ఆ ఆర్. కె. చారిటీస్‌కు ప్రెసిడెంట్ శ్రీ ఆర్.ఎల్. రెడ్డిగారే. కాని ఏం ప్రయోజనం? ఏదైనా చేద్దామని మీటింగంటే 'కోరం' వస్తేగదా! ఈ సంస్థతో నెల్లూరు పార్లమెంటు సభ్యులు శ్రీ ఆర్. డి. ఆర్. గారికి కూడా కొంత ప్రమేయం వుంది. వీరంతా శ్రద్ధతీసుకొని, ఎందుకూ అక్కరకు రాకుండా పడి మూల్గుతున్న యీ డబ్బుకు సార్థక ప్రయోజనం కలగజేస్తారని ఆశిస్తున్నాం. గత వారం కూనిరాగాల్లో ప్రస్తావించబడిన

—కొరవ 5 వ పేజీలో

హైదరాబాదులేఖ

(మొదటిపేజీకొరవ)

జరగనున్న విధానమండలి ఎన్నికల్లో తమ అభ్యర్థిని మార్క్సిస్టులు బలపరచవలసివుంటుంది. లేదా ఇప్పుడు రాజ్యసభకు తమ అభ్యర్థిని పెట్టనిచ్చినట్లయితే విధానమండలి మార్క్సిస్టుపార్టీ అభ్యర్థిని క. పార్టీ బలపరుస్తుంది.

బ్రహ్మానందరెడ్డిగారు పైనచేసిన సూచనలో ఒకమెరుగు వుంది. అందులో కొంత దురాలోచనకూడా లేకపోలేదు. కమ్యూనిస్టుల మద్దతువుంటే ఆరు స్థానాలకూ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగిపోతుంది. అలా కాక మధ్యలో ఐదవస్థానానికి మరొకఅభ్యర్థి లేక అభ్యర్థులువుంటే, కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థుల్లో ఎవరో ఒకరు గెలుపు ప్రమాదంలో పడుతుంది. మాజీ రెవెన్యూబోర్డు మెంబరు అన్వర్‌హుసేన్‌గారిని అభ్యర్థిగా ఎంపిక చేయాలని బ్రహ్మానందరెడ్డి గారు సంకల్పించినట్టు తెలుస్తున్నది. శ్రీమతి అమ్మన్న రాజాకు మరొక అవకాశమివ్వాలని మొరార్జీదేశాయి వత్తిడి తెస్తున్నారట. హెన్రీశామ్యూల్ కూడా అభ్యర్థిత్వం కొరకు ప్రయత్నం చేస్తున్నారు. పోటీ అంటూ జరిగితే వీరు ముగ్గురిని ''బలహీనులు'' గానే పరిగణించవలసి వుంటుంది. వీరు ముగ్గురూ కాని మరొక అభ్యర్థి ఏదో రూపంలో యోగ్యుడైతే చాలా వోట్లు బ్రహ్మానందరెడ్డి జేబులోనుండి కొట్టివేయగలుగుతాడు. ఈ ప్రమాదం గుర్తించే బ్రహ్మానందరెడ్డిగారు ఏకగ్రీవ ఎన్నికలకు అనుకూలంగా తమ వైఖరిని ప్రకటించారు.

కమ్యూనిస్టులకు ముఖ్యమంత్రి చేసిన సూచన ''ఆకర్షణీయం''గానే వున్నప్పటికీ, అధికారంలోనున్న పార్టీతో రాజీ చేసుకోవడం ఎట్లాఅని సంకోచిస్తున్నారు.

——



గూడూరులో కళకళమనే సంస్థల్లో పి. ఆర్. క్లబ్బు మొదటిది. క్లబ్బుకు 11 వేల రూపాయల నిధి వున్నదని కార్యదర్శి శ్రీ ఎమ్. సుబ్బారెడ్డి నివేదించారు. క్లబ్బు సమర్థ నిర్వాహణకు ఇదే నిదర్శనం. ఇటీవల క్లబ్ దినోత్సవ సందర్భంలో ఆటలపోటీలు, నటలు, విందులు, నాటిక వినోదాలు వుత్సాహంగా జరిగాయి. టేబిల్ టెన్నిస్ పోటీలో విజయుడైన శ్రీ సుంకర వీరశేఖర్, క్లబ్బు అధ్యక్షులు శ్రీ పొన్నలూరు కోదారెడ్డిగారినుండి పెద్ద వెండికప్పును స్వీకరిస్తున్నాడు. శ్రీ శేఖర్ మంచి క్రికెట్ ఆటగాడుకూడా.

పెండ్లిపిలుపు

మా కుమార్తె

సౌభాగ్యవతి ప్రమీలకు B. Sc., (FINAL)

శ్రీ రేబాల శంకరరెడ్డిగారి కుమారుడు

ఆయుష్మంతుడు గోపాలకృష్ణారెడ్డికి M. B., B. S.,

15-3-68 తేదీ ఉదయం 9-30 గంటలకు నెల్లూరులో శ్రీ కస్తూరిదేవి విద్యాలయమున వివాహము జరుగును.

వ్యవధి స్వల్పముకాబట్టి ఆహ్వానము అందలేదని భావించకుండా మాబంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు వివాహమునకు తప్పక విచ్చేయ వలసిందిగా ప్రార్థన.

భవదీయులు

అల్లూరు ఆదిశేషారెడ్డి, వెంకటసుబ్బమ్మ

గూడూరు.

అల్లూరు గ్రామ పంచాయతీ

టెండరు మరియు వేలం నోటీసు

★ ★ ★ ★ ★ ★

నెల్లూరుజిల్లా, అల్లూరు గ్రామ పంచాయతీకి 1968-69 సం॥మునకు యీ దిగువ నుదహరించినవి సప్లయి చేయుటకు 19-3-68 తేదీన పగలు 10 గంటల వరకు సీల్డుటెండర్లు అల్లూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో సదరు పంచాయతీ కార్యనిర్వహణాధికారిచేగాని లేక వారి అనుమతిపొందిన వారిచేగాని స్వీకరించబడి అదేరోజు పగలు 10-30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షమున తెరువబడును. సక్రమముగాలేని టెండర్లు, డిపాజిట్టు చెల్లించని టెండర్లు నిరాకరించబడును.

1968-69 సం॥నకు సంబంధించిన యీ పంచాయతీయొక్క ఫీజుల వసూళ్ళు మరియు లీజు హక్కులను పంచాయతీ కార్యాలయ ఆవరణములో 21-3-68 తేది గురువారము ఉదయము 9 గంటలనుండి అవసరమైనచో దరిమిలా తేదీలలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే బహిరంగముగా యాలము వేయబడును. సరియైన డిపాజిట్టు చెల్లించి నిర్ణయించిన షరతులకు లోబడి యాలములో పాల్గొనవలయును. యితర వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

టెండరు వివరము	డిపాజిట్టు
(1) చెత్త మరియు మురికినీటిబండికి ఎద్దులను సప్లయి చేయుట (ఒక్కొక్కటికి రేటు వుదహరించవలయును.)	రూ. 50/-
(2) వీధిదీపములకు కెల్లకిరసనాయిలు నెం. 2 ఓగెట్ దిమ్మెలు, ఐర్నర్లు మరియు 8 ఔన్సుల Oil Cans.	రూ. 50/-
(3) Screw type Electric Bulbs సప్లయి చేయుట	రూ. 50/-
(4) ఆఫీసునకు కావలసిన స్టేషనరీ సప్లయి చేయుట	రూ. 50/-
(5) చెత్తబండికి టైర్లు - ట్యూబులు సప్లయి చేయుట	రూ. 25/-
(6) తెల్లసున్నము - చీపుర్లు - బుట్టలు సప్లయి చేయుట	రూ. 25/-

యాలము వివరములు:-

(1) కూరగాయల మార్కెట్టులో ఫీజు వసూలు	రూ. 50/-
(2) మత్స్య-మాంసముల మార్కెట్టులో ఫీజు వసూలు	రూ. 25/-
(3) బండ్లదొడ్డియందు ఫీజు వసూలు	రూ. 50/-
(4) బస్‌స్టాండులో ఫీజు వసూలు	రూ.100/-
(5) మార్కెట్టు, P. W. D. ఆఫీసు మరియు బస్‌స్టాండువద్ద గల పంచాయతీ స్టాల్సులలో అంగళ్ళుపెట్టుకొనుట మరియు 12'X10' స్థలమును లీజుకిచ్చుట - ఒక్కొక్కటికి	రూ. 10/-
(6) పంచాయతీలోని చెంచుగానుగల లీజు (ఒక్కొక్కటికి)	రూ. 10/-
(7) పంచాయతీలోని రెండు స్మశానములలో పచ్చిగడ్డి కోసుకొనుట (ఒక్కొక్కటి)	రూ. 10/-
(8) పంచాయతీ తూకపు దిమ్మె లీజు	రూ. 15/-
(9) పంచాయతీ యేరియాలోని 20 (యిరువది) గుంటలలో 1377, 1378 మరియు 1379 పనలీలకు చేపలు పట్టుకొను హక్కు (ఒక్కొక్కటి)	రూ. 25/-

(నోటు:- 24-2-68 తేది జరిగిన పాటలోని కొన్ని గుంటలు మాత్రమే పంచాయతీ ఆమోదించి యున్నది.)

—పి. రాధాకృష్ణమూర్తి బి. ఏ., ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

Nellore Muncipality

TENDER NOTICE.

★ ★ ★

Seald tenders in the prescribed form are invited by the Secretary, Nellore Municipality on 20-3-1968 up to 4-00 PM. for the supply of Petrol and other oils required for th:s Municipality for the year 1968-69. Every Tender should be accompanied with a tender deposit of Rs. 200/- which should be paid in the Municipal Treasury and the relevent challan attached to the Tender. Tender Schedule Form can be had on payment of Rs. 2/- in to the Municipal Treasury. Tenders received will be opened on the same day by 4-30 PM in the presence of the tenderers present. Tenders received after due date and time will not be accepted. Any other particulars can be had from the Municipal Officer during office hours on any working day.

—M. Venkateswara Rao,
Municipal Engineer &
Secretary In-charge

కావలి సబ్‌జడ్జి కోర్టులో

E. P. 71 of 67 S. C. 263 of 66

మర్రి శంకరారెడ్డి —వాది.

రామలింగం రాజమన్నారురెడ్డి —ప్రతివాది.

ప్రతివాది తాలూకు క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్థి 13-3-68 తేది కోర్టు తరఫున కమీషనరువారు గోగులపల్లె గ్రామంలో శ్రీ రామమందిరంవద్ద ఆరోజు పగలు 10 గంటలు మొదలు సాయంకాలం 5 గంటలవరకు బహిరంగముగా యాలం వేయబోవుచున్నారు. గనుక పాటదార్లు హాజరై పాటలు పెట్టుకొనవచ్చును.

షెడ్యూలు: కోవూరు తాలూకా గోగులపల్లె గ్రామంలో 1. నె 282 రు పట్టా దాఖలా మాగాణి సర్వే నె 267/B రు యం 0-78 ట్లలో ప్రతివాదికి హక్కుగల యం 0-39 ట్లు 158 హె. మీ. హద్దులు: [తూ] గవండ్ల వెంకటసుబ్బయ్య భూమి [ద] మర్రి శంకరారెడ్డి భూమి [ప] రామలింగం, సీతారామరెడ్డి భూమి [ఉ] పారుదల కాలవ యీ లోని యం 0-39 ట్లు 158 హె. మీ. వాదిక్రయం రూ 200 లు. అమీనా క్రయం రూ 2000 లు.

2. నె 70 రు పట్టాదాఖలాకోరుమాగాణి సర్వే నె 267A రు యం 2-12 ట్లలో ప్రతివాదికి హక్కుఅనుభవంగల యం 0-41 ట్లు 166 హె. మీ. హద్దులు: [తూ] గవండ్ల వెంకటసుబ్బయ్య భూమి [ద] మర్రి శంకరారెడ్డి భూమి [ప] రామలింగం సీతారామరెడ్డి భూమి [ఉ] పారుదలకాల్వ.

వాది క్రయం రూ 300 లు.


అమీనా క్రయం రూ 2500 లు.

—శేరిరెడ్డి కోదండరామరెడ్డి,
వాది అడ్వకేటు.

1950 నుండి అత్యుత్తమ శిక్షణకు పేరుపొందినది!

శ్రీ వాణీ ట్యుటోరియల్ కాలేజి, (51, ఆచారివీధి, నెల్లూరు)

మెట్రిక్., S.S.L.C., P.U.C., 7వ ఫారంకోర్సులకు చేరండి! గ్యారంటీగా విజయం పొందగలరు!



హైదరాబాదు అందాలభామల 'ఘెరావో'కు గురైన నిర్మాత శ్రీ నాగిరెడ్డి

హిందీ చిత్ర నిర్మాణానికి హైదరాబాదు అనువైన కేంద్రమని శ్రీ నాగిరెడ్డి

సినిమా చరిత్రమకు అందమైన అమ్మాయిల అవసరం చాల ఎక్కువగా వుంటుంది. వయ్యారాలు ఒలకబోసే భామలు లభిస్తే కావలసిందేమిటింక!

'హిందీ చిత్రాల నిర్మాణానికి అన్ని విధాల అనువైన కేంద్రం హైదరాబాద్. రకరకాల మనుషులు, అనేక భాషలెరిగిన వారు లభిస్తారు యిక్కడ. అంతకన్న ముఖ్యం ప్రకృతి సౌందర్యం వుచ్చలంగా లభిస్తుంది. అందాల భామలకు కొదవేలేదు. హిందీ చిత్రాల నిర్మాతలు, ఒకేసారి అమాంతంగా ఒక అరడజనుమంది హీరోయిన్లను ఎన్నుకోవచ్చు.''

ఈ మాటలన్నది శ్రీ వి. నాగిరెడ్డి, విజయాధిపతి. శ్రీ కొండాలక్ష్మణ్ బావూజీ గౌరవార్థం ఏర్పాటుచేసిన సభలో శ్రీ నాగిరెడ్డి ప్రసంగిస్తూ యింకా యిలా చెప్పారు.

''కొన్ని వారాలక్రితం నేను, నా శ్రీమతి హైదరాబాదు వెళ్ళగా కొందరు వయ్యారిభామలు 'ఘెరావో' జరిపారు. వారు శేషం అందగత్తెలేకాదు. మంది వెలాకీగలవారు. పైగా చక్కని హిందీ మాట్లాడగలరు. హైదరాబాద్‌లో హిందీ చిత్రం నిర్మించేవారికి వీరు అవసరం..''

శ్రీ బావూజీ యిలా చెప్పారు.

ఎక్కడ నుండి నిర్మాతలు వచ్చినా, ఏ భాషలో చిత్రంలో నిర్మించినా అంధ్ర స్వాగతం యిస్తుంది. శ్రీ శైలం వంటి సుందర ప్రదేశాలు ఆంధ్రలో అనేకం వున్నాయి. లొకేషన్ చిత్రీకరణకు అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కలిగిస్తుంది.''

శ్రీ నాగిరెడ్డి హైదరాబాదులో ఒక స్టుడియో నిర్మిస్తారు. మంది స్టుడియోలు, లాబ్ సౌకర్యాలు వుంటే హిందీ చిత్రాలు హైదరాబాదులో నిర్మించడానికి అవకాశం పీర్పడుతుంది మద్రాసులోకన్న.

నేపథ్యగాయని వసంత కళ్యాణం

ప్రముఖ నేపథ్యగాయని వి. వసంతకు ఫిబ్రవరి 21 న తిరుమలలో వివాహం జరిగింది. వరుడు ఎస్. సుధాకర్. వధువు వి. ఎ. వట్టరద్రురాలు. వధూవరులను ఆశీర్వదిస్తూ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి సందేశం పంపారు.

హత్యాభినివేశంలో నగేష్

కమిక హాస్యనటుడు నగేష్ భార్య రతీనా, తన సోదరుని హత్యకేసులో అరెస్టు అయింది. ఆ సమయంలో నగేష్, తాను ఎం. జి. ఆర్. దగ్గర వున్నట్లు నిదర్శన పత్రం యిచ్చి, హత్యతో తనకు సంబంధంలేదని నిరూపించుకున్నాడు.

మార్చి 10 న ముహూర్తం

వైజయంతిమాల వివాహం నిశ్చయమైంది కేవు మార్చి 10 న. మద్రాసులో వేదోక్తంగా జరుగుతోంది. డాక్టర్ సి. ఎల్. బాలి వరుడు. బాలిని పెళ్లాడాలని వైజయంతి కొన్ని పిండ్ర క్రితమే నిశ్చయించు రంగారావు-రావణుడు, జగ్గయ్య-ఇంద్ర జిత్. అంజలి-సీతగా, వి. వరలక్ష్మి, కాంచన, ప్రభన్నలక్ష్మి, వానంతి, సూర్యకళ నటించిన చిత్రాంజనేయ విజయలకు సిద్ధంగా వుంది.

కీర్తిశేషులు శ్రీ మల్లాది రామకృష్ణ శాస్త్రి సాహిత్యం. కె కామేశ్వరరావు డైరెక్టరు.

ఎన్. వి. రంగారావు దర్శకత్వంలో 'బాంధవ్యాలు'

శ్రీ ఎన్. వి. రంగారావు 'నాదీ ఆడజన్మే' 'చదరంగం' తర్వాత బాంధవ్యాలు నిర్మిస్తున్నారు. దీనికి కానే దర్శకుడు. ఈ చిత్రంలో కుమారి రుక్మిణి అనే కొత్త అమ్మాయిని పరిచయం చేస్తున్నారు.

''తువ్వాయి, తువ్వాయి'' అనే సి. నారాయణరెడ్డిగారి పాట, ''ఆటు గంటల మోతలు గణగణ'' అనే మరో పాట, 'ఎండవాన-వెన్నెలనాడ' అనే మరోపాటకు ఎన్. రాజేశ్వరరావు సంగీతం రికార్డు చేశారు.

సుజాతా ఫిలిమ్స్

పి. మల్లికార్జునరావు, బాబ్జీలు నిర్మించే చిత్రంలో జూనియర్ శ్రీ రంజని ఎన్నికైంది. దీనికి దర్శకుడు వి. రామచంద్రరావు. తారాగణం: కృష్ణ, కాంచన, కృష్ణమరాజు, చంద్రమోహన్, సంధ్యారాణి, కె. వి. చలం, కొండలరావు, రాధాకుమారి.

పేకేటికి మరిరెండు చిత్రాలు

'చక్రతీర్థ' చిత్రంలో పిన్ డైరెక్టర్ అయిన పేకేటి శివరాం మరిరెండు కన్నడచిత్రాలు డైరెక్టు చేస్తున్నారు. ఒక దానిలో రాజకుమార్, జయంతి, నరసింహరాజు నటిస్తున్నారు. రెండవ చిత్రాన్ని బొంబాయి అమరచిత్రవారు నిర్మిస్తున్నారు. దీనిలోనూ జయంతిదే ప్రధానపాత్ర... మహమ్మద్ రఫీ, లతామంగేష్కర్, ఆశా భోన్స్లే, నేపథ్యగాయని గాయకులు.

జనరంజనీ ఫిలిమ్స్

ఈ నెల్లూరు ఫిబ్రవరి 24 న వాహినీలో మూడింట ప్రారంభించింది. శ్రీ అనుమోలు వెంకటసుబ్బారావు (ఏ. ఎ. పి.) క్లాప్ అకాడెమీ. గుమ్మడి, అంజలి తొలిసారి షాట్ పై వని చేశారు. జమున హరనాథ్, రేలంగి, సూర్యకాంతం, గీతాంజలి, రాజబాబు, ప్రభాకరరెడ్డి నటవర్గం.

డైరెక్టరు: బి. రామారావు.

నెల్లూరుపై సినిమావారి దాడి

ఇటీవల వొక్క మెనుబర్తిలోనే కాదు; మైపాడు, గూడూర్లలో కూడా సినిమా మూడింగులు జరిగాయి. మైపాడు ప్రాంతంలో ఎస్వీ రంగారావుగారి స్వంతచిత్రం 'బాంధవ్యాలు' ఐదురోజులపాటు వరసగా బోర్డర్ మూడింగ్ జరిపించుకొని పోయారు. రంగారావుగారు కొత్తగా తెలుగు తెరకు పరిచయం చేయబోతున్న కుమారి రుక్మిణి వగైరాలు యీ మూడింగ్‌లో పాల్గొన్నారు.

అట్లనే గూడూరు రైల్వే ప్లాట్‌ఫారం మీద కూడా గతమానంలో నర్కార్ ఎక్స్ ప్రెస్ మూడింగ్ జరిగింది. మద్రాసుకు నెల్లూరు దగ్గర కాబట్టి యీ సినిమా వారి దాడి నవజనంగానే యీ మధ్య ఎక్కువగా కనబడుతున్నది.

మైపాడులో యీ సినిమా జనాన్ని చూడ్డానికి చుట్టుప్రక్కల పల్లెల జనంకూడా విరగబడ్డారుగాని పోలీస్ బందోబస్తు వుండబట్టి శాంతంగానే జరిగిపోయిందట. కాని గూడూరులో మాత్రం కాస్త శ్రుతి మించినట్లున్నది.

మేకప్ కుమార్

చక్రవర్తిచిత్రవారి 'నుడిగుండాలు'లో బాల బాలల భారత స్వాతంత్ర్య నృత్యనాటికలో గాంధీ - నెహ్రూ - సుభాష్-పటేలు-ప్రకాశం-రామకృష్ణ పరమహంస పాత్రలనునటిస్తున్న పదేళ్ల బాలనటుడు మనవి. కుమార్ మేకప్‌నిర్వహించారు. మేకప్ గడ్డునమన్యలనే ఎదుర్కొంటున్నారు కుమార్.

——

WANTED

"A qualified Mid-wife to be incharge of the CRECHE at Bhavani Mica Mine, Marupur. Salary according to Government Scale."

Contact:

S. Sundararamaiah.

Managing Partner,
Bhavani Mica Mine Co.,
GUDUR, Nellore Dist.

వేలము మరియు

రెండరు ప్రకటన

సింగరాయకొండ గ్రామపంచాయతి

(నెల్లూరు జిల్లా.)

సింగరాయకొండ గ్రామపంచాయతీకి చెందిన బస్టాండు, మార్కెట్టు, బండ్లదొడ్డి యొక్క 1968-1969 సంవత్సరమునకు రుసుము వసూలుచేసికొను హక్కుమ్మా, పందిఎరువు ప్రోగుచేసికొనుహక్కుమ్మా, మరియు 1967-1968 సంవత్సరములో తయారుచేయబడిన రంపోన్లు, పాత దినపత్రికలు. 15-3-68 తేది శుక్రవారము మధ్యాహ్నం 2-00 గంటలకు పంచాయతీ కార్యాలయమువద్ద కార్యనిర్వాహణాధికారిచే బహిరంగముగా వేలము జరిపించబడును.

78" × 36½" × 19" సైజుల (లారీలో) ఇసుక మందనము నష్టయి చేయుటకై 15-3-1968 తేదివరకు సీల్డ్ రెండర్లు కోరబడుచున్నవి. రెండర్లు అదేరోజు రెండరుదార్ల సమక్షమున తెరువ బడును. పై నుదహరించినవాటికి చెల్లింపవలసిన ధరావత్తు సొమ్ము, వరుసల మొదలగు వూర్తివివరములు కార్యాలయము పనిచేయు వేళలలో తెలిసికొన వలయును.

వి. క్రిష్ణయ్య,
కార్యనిర్వాహణాధికారి.

ఆలూరు డి॥ ము॥ కోర్టులో

E. P. 27 of 67. O. S. 162 of 64.

పి. వి. రామారావు —డిక్రీహోల్డరు.
వై. నంజీవరావు —జెడ్డిమెంటుడెట్టరు.

వేలం ప్రకటన:-

పై కేసులో బాకీ వసూలు నిమిత్తము జడ్జిమెంటు డెట్టరు ఆస్తులు తూడిగువ కనవరచిన వాటిని పై కోర్టులో 20-3-68 తేది వగలు 11 గంటలకు వేలము వేయబడును. కొనదలచినవారు వచ్చి వేలంలో పాల్గొనవచ్చును.

షెడ్యూలు:-

(1) నర్వే నెం. 193-A-1 లో, Extent యు 3-71 ట్లు, Kind నర్కారుడ్రై, డి. హో. కిమ్మతు రూ. 672/- లు, అసైనా కిమ్మతు రూ. 2000/- లు.

(2) నర్వే నె. 94 లో, Extent యు 4-65 ట్లు, Kind నర్కారుడ్రై డి. హో. కిమ్మతు రూ. 910/- లు, అసైనా కిమ్మతు రూ. 1250/- లు.

పై ఆస్తులలో ½ భాగము మాత్రమే వేలము వేయబడును.

—ఆర్. రామకృష్ణారెడ్డి,
డిక్రీహోల్డరు అడ్వకేటు.

ప్రశ్నోత్తరావళి

విఠలబాబు నెల్లూరు

ప్ర: విదేశాలలో ప్రభుత్వ గౌరవవిరుదులు సినీ నటులకు యిస్తారా?

జ: విదేశాలలో అంతగా ఈ ఆదరం కనిపించదు. ప్రతి చవట రాజకీయ నాయకుడయ్యే అవకాశం ఏదేశంలోనూలేదు. అది మన దేశ దౌర్భాగ్యమే.

జె. ఎన్. ఆర్. మూర్తి నెల్లూరు

ప్ర: ప్రతివారం జమీన్‌రైతు అంకా చదువుతాము కాని కొనము.

జ: కమిళ సోదరులు తానుకొన్న వ్యతిక వర్కువారిని చూడగలవ్వరు. ఇకనుండి కొని చదవడం అలవాటు చేసుకోండి!

కె. హబీబుల్లాభాన్ ముత్తుకూరు

ప్ర: మీకు సినిపిల్లలతో పరిచయ ముంది కదా! ఎందుకు పెండ్లిచేసుకోలేదు?

జ: నాకు పెండ్లిచేసుకోవడం యిష్టంలేదు, మొదటినుండి జీవించడానికే అలవాటుపడ్డాను.

ఐ. జనార్దనరెడ్డి కోవూరు

ప్ర: మేమిచ్చే ప్రశ్నలకు జవాబులివ్వడంలో విసుగులేకుండా వుండేందుకై కొన్ని టానిక్‌లిచ్చి పంపుతాను.

జ: ఆ పైన జవాబులేకపోతే అవసరంలేకుండా చేద్దామనా?

వెంకటసుబ్బయ్య మరుపూరు

ప్ర: 'రఘుపతిరాఘవ రాజారాం, పతిత పావనసీతారాం' అనేపాటను వ్రాసిందెవరు?

జ: తులసీదాస్ అనుకుంటాను, కాని అది కర్ణకఠోరంగా వ్యవహారం పొందింది పూజ్య బాపూజీవల్ల.

కె. వి. ఎల్. చారి గుంటూరు

ప్ర: రామారావు, నాగేశ్వరరావులకు ప్రభుత్వం పద్మశ్రీ లిచ్చి సత్కరించింది. వారికంటె అర్హులు ప్రభుత్వానికి సినిమా ఫీల్డులో కనబడలేదా?

ప్రశ్నలు పంపవలసిన చిరునామా

★

Zamin Ryot - Cinema Correspondent,
12 B-Subba Reddy St.,
MADRAS-33.

దయచేసి అడ్రసు ఇంగ్లీషులో వ్రాయ ప్రార్థన

*ప్రశ్నలను నెల్లూరుకుపంపరాదు.

జ: అర్హత వున్నా, అన్ని అందరికీ అందుతున్నాయా అదారిగారూ! 50 శాతం అదృష్టం,మిగతా 50 శాతంపాలిటిక్స్.

కోదేశ్వరరావు నెల్లూరు

ప్ర: రామారావు, నాగేశ్వరరావులకు కలిసి నటించరా!

జ: 'పద్మశ్రీ' లు వచ్చిన సందర్భంలో నైనా ఒక వేదికపైన కలువుదామని దక్షిణ భారత ఫిలిం ఛేంబర్ 'గిల్డ్' ప్రయత్నించి విఫలమైంది.

సి హెచ్. సుబ్బారావు కలిచేడు

ప్ర: గురువర్యా! అన్నిటిసిమిందిన ఆనందమేది?

జ: మీకా,నాకా! జమీన్‌రైతులో మీప్రశ్న, దాని తలపైనగల మీ పేరు అచ్చులో చూచుకోవడం.

సాగర్ గూడూరు

ప్ర: 'జమీన్‌రైతు మైనస్ ప్రశ్నోత్తరావళి ఎలావుంటుంది గురూజీ?

జ: డోంట్ బి సిల్లీ, బిష్యూజీ!

పి. కృష్ణమూర్తి కొరుటూరు

ప్ర: తెలుగు సినిమాలకన్న, హిందీ సినిమాలు బాగా ఆడుతున్నవి కారణం?

జ: స్వంత పెళ్ళాం అందగత్తె అయివున్నా, బయట కనిపించే ప్రతి అప్సరమ్మను చూస్తారేం!

బి. కొండయ్య కేతుగుంట

ప్ర: నా ప్రశ్నకు గౌరవ మూవకంగా అలరున మకుటంగా బిమ్మలను గురూజీ అని సంబోధిస్తాను... మీరేమంటారు గురూజీ?

జ: ఇంకా అదేమిటిలిష్యా! పాండింటారువెళ్లి 'నల్లి బట్టల అంగడి' లో కాషాయి బట్టల ఖరీదు కనుక్కోవడమే!

——

పసిరికలు -
- కామెర్లు
తయారుచేయబడును
•
డాక్టరు సి. రామయ్యంగారి
తుంగభద్రా ఫార్మసీ—కర్నూలు

జమీన్‌రైతు

సంవత్సరం చందా రు. 12-00
మాసములకు ,, 7-00
అంతకు తక్కువకాలమునకు పంపబడదు.

విజయవాడ డి॥ ము॥ కోర్టులో

P. Sc. No. 43 of 1968.

బి. లక్ష్మిరెడ్డి మెటల్ రోలింగ్ మిల్స్ —వాది.

మహమ్మద్ హనీఫ్ —ప్రతివాది.

వాది, ప్రతివాదిమీద ఖాతా నుబట్టి రూ. 487-67 పైనలకు దావా దాఖలు చేయగా ప్రతివాదికి నోటీసు నిమిత్తము 22-3-68 తేదికి వాయిదా అయివున్నది. ఆక్షేపణలున్నచో వాయిదారోజు పగలు 10 గంటలకు పై కోర్టుకు హాజరై తెలుపుకోవలెను. లేనిచో యక్సుపార్టీచేయుదురని తెలుపడమయినది.

—తాడికొండ కాశీవిశ్వనాథం, వాది అడ్వకేటు.

కావలి సబ్ కోర్టులో

E. P. 88 of 67. O. S. 25 of 62.

గాదేపల్లి సుబ్రహ్మణ్యం-వాది-పిటిషనరు.

(34) గూడలి వీరారెడ్డి —రెస్పాండెంటు-ప్రతివాది.

(34) గూడలి వీరారెడ్డి అనువారికి:-

యీ నెంబరు రెస్పాండెంటుకు సేల్ నోటీసు నిమిత్తము 21-3-1968 తేదికి వాయిదా వేసియున్నది. ఆ రోజు పగలు 10 గంటలకు నీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలయును.

—యం. కృష్ణమూర్తి - అడ్వకేటు.

కావలి డి॥ ము॥ కోర్టులో

Scs. No. 486 of 1967.

తల్లపనేని కొండయ్య —వాది.

(1) షేకు కాజామియ్యా (2) అ. పెద మస్తాను (3) అ. మాలుమస్తాను (4) అ. చిన్నమస్తాను —ప్రతివాదులు.

వాది, ప్రతివాదులమీద దావా చేసినందుకు ప్రతివాదులకు దావానోటీసుల నిమిత్తం పై కోర్టువారు 28-3-68 తేదికి వాయిదా వేసినారు. కాబట్టి వాయిదా రోజు పగలు 10 గం॥కు ప్రతివాద్లు పై కోర్టుకు హాజరై తమ ఆక్షేపణలు తెల్పుకోవలెను. లేనియెడల వాయిదా రోజు ప్రతివాదుల పరోక్షమందు తీర్మానించబడును.

—టి. రామమూర్తి-వాదిఅడ్వకేటు.

విజయవాడ డి॥ ము॥ కోర్టులో

(A-3) Nuzvid D. M. C.

O. S. 103 of 64. E. P. 91 of 67

కొల్లా సరస్వతమ్మ —డి. హో-వాది.

వేములూరి వెంకటరత్నం —జెడ్జిమెంటు డెట్టరు-ప్రతివాది.

జె. డి అర్. తా॥ ఈదిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టువారి యెదుట 1-4-68 తేది వేలము వేయబడును.

షెడ్యూలు:-

కృష్ణా డి॥ మైలవరం సబ్ డి॥ ఇలాకా మైలవరం పంచాయతీలో చేరిన మైలవరం గ్రామంలోని ప్రతివాది (జె. డి.) తాలూకు పంచాయతీ డోర్ నెం. 6-35/2 రు గల స్థలం-పెంకుటియింటికి హద్దులు:- [తూ] వేములూరు నాగేశ్వరరావు కొట్టు కొంత వరకు - పర్వతాలు కొంత [ద] రాజవీధి [ప] గ్రంథిసి నాగయ్యయిల్లు [ఉ] మని కొండ బావయ్య యిల్లు. ఈ హద్దులమధ్య 54-34 చ॥ మీటర్లకు సమానమగు చ॥ గ॥ 65 ల స్థలమున్నూ, యిందులోని పెంకుటియిల్లున్ను, తల్పులు, దర్వాజాలు సహా. ఇ. సి. దాఖలా అన్యాక్రాంతములు చూచుకొనవలయును.

—డి. ఆర్. యస్. పూర్ణచంద్రరావు, డిక్రీహోల్డరు అడ్వకేటు.

ఐ.ఆర్. 8

సాగు పద్ధతులు

(4 వ పేజీ కొరవ)

వరకు చేనుకు నీరులేదు. అదేసమయంలో తెల్లతెగులుగూడ పడినది. చేను పూర్తిగా ఎండిపోయినట్లయినది. రైతు నిరాశచెందినాడు. చుట్టుపక్కల రైతులు నవ్వినారు. డిశంబరు మొదటివారములో ఖారీ వర్షములు వచ్చినవి. వర్షాలవల్ల, సస్యరక్షణ కార్యక్రమమువలన తెల్లతెగులుపోయి పునర్జీవనము వచ్చినటుల పైరు మరల పూర్తిగా పిలకలువేసి నవనవలాడుచు బాగుగా పెరిగివచ్చినది. ఇట్లా ఈ పైరు నీటియెద్దడి ఏర్పడినాకూడా తట్టుకొనగలిగినది.

నారును నాటుటకుముందు నారును ఎండ్రిన్, కావర్ పంగిసైడులలో ముంచవలయును. అట్లా ముంచిన యెక్కువగ తెగులురాదు.

నాటినతరువాత 15 రోజులకు ఎకరమునకు 60 కె. జి. అమ్మోనియము సల్ఫేటు లేక 25 కె. జి. యూరియాగాని వేయవలెను. నాటిన 30, 36 రోజులకు ఎకరమునకు 30 కె. జి. యూరియాగాని లేక 70 కె. జి. అమ్మోనియం సల్ఫేటుగాని వేయవలెను. నాటిన 40, 45 రోజులకు అవసరమైతే ఎకరమునకు 20 కె. జి. యూరియాగాని లేక 45 కె. జి. అమ్మోనియం సల్ఫేటుగాని వేయవలయును. ఇట్లా కొద్దికొద్దిగా ఎక్కువ పర్యాయములు 10 లేక 15 రోజుల వ్యవధిలో ఎరువులువేసిన పంట బాగావచ్చును.

నాటినతరువాత 3 లేక 5 వారములకు కలుపు తీయవలయును. మరిఒకసారి 2, 3 వారములు అయినతరువాత కలుపుతీయవలెను. ఇతరత్రా మొక్కలున్న పీకివేయవలయును.

నాటినతరువాత చేనులో నీరు 2, 3 అంగుళములలోతు వుంచవలయును. మామూలుగ ఐంకనేలలో 35 లేక 35 రోజుల పైరు అయిన తరువాత 2, 3 రోజులు నీరుతీసి యెండబెట్టవలయును. తరువాత నీరువేసి 2, 3 అంగుళముల నీరు తగ్గకుండ చూడవలయును. గింజ గట్టిపడునంతవరకు నీరు పెట్టవలయును.

గింజ బాగుగా గట్టిపడినతరువాత పంటను కోయవలయును. కోయుట ఆలస్యమయిన గింజరాలును. కనుక జాగ్రత్తగచూచి ముందుగానే గింజ గట్టిపడిన వెంటనే కోయవలయును.

తెగులు, పురుగులు పట్టినతరువాత మందు చల్లేదానికన్న అవి రాకముందే యీక్రింద చెప్పినట్లు మందులు చల్లుట మంచిది.

1. విత్తనములను పోయుటకుముందు కాప్టాన్ 75% 1 బొన్ను 20 సేరుల విత్తనములలోగాని లేక అగ్రసాను ఒకబొన్ను 15 కె. జి. ల విత్తనములలోగాని కలుపవలెను.

2. నారుమీద 10 రోజులైన తరువాత ఎండ్రిన్‌గాని, పారథియాన్‌గాని చల్లవలయును.

3. నారుపీకుటకు రెండు లేక మూడు రోజులముందు ఎండ్రిన్ మరియు స్ట్రెప్టోసైక్లిన్ కలిపి చల్లవలయును.

4. నారును నాటుటకుముందు ఎండ్రిన్, కావరు పంగిసైడులలో ముంచవలయును.

5. నారునాటినతరువాత 15 రోజులకు క్యుమాన్ లేక జినాబ్ మరియు పారామార్ మొదటిపర్యాయము చల్లవలయును.

6. నారు నాటిన 30 రోజులకు అరో ఫంగిన్ మరియు డెమక్రాన్ కలిపి చల్లవలెను.

7. నారునాటిన 45 రోజులకు క్యుమాన్ మరియు పారామార్ కలిపి చల్లవలయును.

8. నారునాటిన 60 రోజులకు అవసరమయిన పారామార్ చల్లవలయును.

ఈ పంట ఇతర వరిరకాలకన్న రెండింతలు దిగుబడి నిచ్చును. గడ్డి కూడ ఎక్కువగా వచ్చును. ఆకులు వెడల్పు అందుచే ఎక్కువ గడ్డినిచ్చును. పశువులు యీ గడ్డిని బెల్లమువలె అప్యాయతతో తినును. కనుక ఈ పంట సాగులో అన్నియు మంచిలక్షణములే కనిపించుచున్నవి. ఇవన్నియు మన రైతులు అనుభవముమీద తెలిసికొన్న విషయములే. మన జిల్లారైతులందరు ఈ పంటను పండించి వారి కుటుంబమునకు అధికాదాయము, దేశమునకు అధికోత్పత్తి చేకూర్చుదురని విశ్వసిస్తున్నాము.

(కావలి జిల్లా వ్యవసాయశాఖాధికారి ప్రకటించినకరపత్రమే పై వ్యాసం.-సం.)



వర్ధమాన సమాజం ఆధ్వర్యంలో యిటీవల జరిగిన కవిత్రయ జయంతుల్లో పాల్గొన్న కవిపండితుల మధ్యన కూర్చున్నవారు వదాన్యులు శ్రీ తిక్కవరపు రామరెడ్డి. ఆయన ప్రక్కన కుడివైపుగావున్నవారు ముగ్గురు సన్మాన గ్రహీతలు- (కీ. శే.) రేవూరు సుబ్బారావు, సి. వి. సుబ్బన్నావధాని, ఉత్పల సత్యనారాయణాచార్యగారలు. ఎడమవైపుగావున్నవారు సభాధ్యక్షులు నాగయ్య, పాండురంగరావు; దుర్భారామమూర్తిగారలు. నిల్చున్నవారిలో సమాజకార్యదర్శి తిరుపతిరెడ్డి, మరుపూరు కోదండరామరెడ్డి, జానకిరామశర్మగారలుకూడా కలరు.

తిక్కన స్వగ్రామమైన పాటూరులో తగిన స్మృతిచిహ్నం ఏర్పరచాలె!

—శ్రీ రామరెడ్డిగారికి హాలికుని సూచన

పండితులకు యీ రోజుల్లో వోపిక తక్కువైపోతున్నది - తాము మాట్లాడిన మాటలకు, వ్రాసిన వ్రాతలకు వెంటనే తగిన గుర్తింపు రావడంలేదని. ఉదాహరణకు మొన్న జరిగిన కవిత్రయ జయంతుల్లో-ముందుప్రకటించిన కార్యక్రమంలో లేకపోయినా - నన్నయజయంతి సభలో మన హాలికుడు శ్రీ మరుపూరు కోదండరామరెడ్డిగారిని ప్రసంగించమని కోరినప్పుడు, ఆయన అప్పటికప్పుడు తయారై మాట్లాడుతూ వొక ప్రధానమైన సూచనే చేశాడు.

దానినిగూర్చి ప్రస్తావన గతవారం మేమిచ్చిన వార్తా కథనంలో యివ్వలేదు. వారి సూచనను మరికాస్త ప్రత్యేకంగా వివరించి యివ్వాలనే దృష్టేగాని, మరే దురుద్దేశ్యంకాదు. ఒక్కవారం వోపిక పట్టలేకపోయారు మన హాలికుడు. గతవారం సంచిక చూచీ చూడకముందే తన ప్రసంగ ప్రస్తావనలేదని నిర్ణయించుకుని తన సహజధోరణిలో వొక లేఖ వ్రాశారు.

సరే యీగొడవంతాపోనీండి; ఇంతకూ కోదండరామరెడ్డిగారు చేసిన సూచన ఏమిటి? తిక్కనకవీంద్రుని స్వగ్రామమైన పాటూరును చారిత్రక గ్రామంగా ప్రకటించి; ఆయన అక్కడ నివసించారనబడే స్థలాన్ని చారిత్రక మందిరంగా ఎన్నికచేసి, తిక్కనకు అక్కడేదైనా శాశ్వత చిహ్నం నెలకొల్పడం, తద్వారా ఆ అమరకవికి జోహార్లర్పించడం బాగుంటుందని, కవిత్రయ జయంతులను ఏటేటా నిర్వహిస్తున్న శ్రీ తిక్కవరపు రామరెడ్డి గారే పాటూరులో ఆ స్మృతిచిహ్న ప్రతిష్ఠాపనకు తోడ్పడాలని కోరారు.

ఇది మంచి సూచనే. ఉత్తర ప్రదేశ్‌లో పుట్టినతులసీదాస్ స్వగ్రామంలో తులసీదాస్ కవివర్యునికి శాశ్వత చిహ్నం నెలకొల్పి, ఆయన స్మృత్యంకితంగా వొక మందిరాన్నికూడా నిర్మించివున్నారట. ఆ విధంగా పాటూరునుకూడా రూపొందించాలనేది ఈ సూచన భావం.

ఈ సూచన ఎంతమందిని ఆకర్షించిందో ఏమో చెప్పలేము. కోదండరామరెడ్డిగారు ప్రత్యేకంగా విజ్ఞప్తిచేసిన రామరెడ్డిగార్ని ఎంతవరకు కదిల్చిందో చెప్పలేము.

తిక్కనగారు పాటూరులో నివసించారా లేదాఅనేది అనాదిగా వస్తున్న వివాదాంశం. ఇప్పటికి 70 ఏళ్ళక్రితమే యీ విషయమై పెద్దచర్చ జరిగినది. అప్పట్లో నెల్లూరుకు తలమానికంగా వుంటుండిన సాహిత్య పత్రిక 'అముద్రితగ్రంథ చింతామణి'లో సంపాదకుడు పూండ్ల రామకృష్ణయ్యగారు యీ చర్చకు పెద్దవేదిక కల్పించారు. 1894 అక్టోబరు సంచికలో - గురజాడ శ్రీరామమూర్తి కవుల జీవితచరిత్ర గ్రంథంలో తిక్కనది నెల్లూరు కాదన్నాడని; ఆయన నెల్లూర్లో భారతాంధ్రీకరణ చేయలేదనడం పై కోపూరు సుబ్బరామయ్య అనే ఆయన గయ్యమనిలేస్తూ వొక లేఖ వ్రాశాడు. తిక్కన పాటూరులో నివాస మేర్పరచుకున్నాడని; తిక్కన కుమారుడు పాటూరు గ్రామ కరిణీకంగాకూడా సంపాదించుకున్నారని కొన్ని ఆధారాలు తెల్పుతూ వొక సంపాదక లేఖ వ్రాశాడు.

ఆతర్వాత 1896 సెప్టెంబరు-అక్టోబరు-నవంబరు 'అముద్రితగ్రంథ చింతామణి' సంచికల్లోనే పెద్దచర్చ జరిగింది. అలనాటి పండితశ్రేష్ఠుడు నాగపూడి కుప్పుస్వామయ్యగారు తిక్కనది పాటూరే నని వాదిస్తూ వొక సుదీర్ఘ లేఖవ్రాశారు.

1881 సంవత్సరంలో శ్రీ నాగపూడి కుప్పుస్వామయ్యగారు శతఘంటం వెంకటరంగయ్యగారు కల్సి పాటూరుకు స్వయంగావెళ్ళి తిక్కన వంశీయులని చెప్పబడేవారితో కల్సి సంభాషించి కొన్ని పద్యదాఖలాలు, అవీ - యివీ సేకరించుకొని వచ్చినట్లు సవివరంగా వొక లేఖలో వివరించారు. ఆ పత్రిక నవంబరు సంచికలో తిక్కన వంశవృక్షం 15 తరాల వివరాలతోకూడా వొకపట్టికను ముద్రించారు సంపాదకులు.

అంతకుమించి యీనాటివరకూ తిక్కన నివాస వివరాలనుగూర్చి నెల్లూరువారు ప్రత్యేకంగా కొత్తగా ఏమీ సేకరించలేకపోయారు; పరిశోధన చేయలేకపోయారు. రెండేళ్ళక్రితం కవిత్రయజయంతులకు ఆంధ్రసాహిత్యఅకాడమీసభ్యులు శ్రీ బి. రామరాజుగారు నెల్లూరుకు వచ్చినప్పుడు శ్రీ ఎన్. ఎస్. కృష్ణమూర్తి ఆయన్ను పాటూరుకు తీసుకెళ్ళి ఆ స్థలాలు చూపించినప్పుడు ఆయనన్నాడు వొక మాట- తిక్కన పాటూరులో భారతం వ్రాశారనడానికి చెప్పుకోతగిన దాఖలా ఏమీ నాకు కనపడ్లేదు అన్నాడు.

ఎవరెన్ని అన్నా తిక్కన నెల్లూరు వాడుగా; పాటూరు నివాసస్థలంగా ప్రసిద్ధికెక్కాడు. ఆ మహాకవికి స్మృతిచిహ్నం నెలకొల్పడం భావ్యమనిపించుకొంటుంది. ఆంధ్ర సాహిత్య అకాడమీద్వారా యీ విషయమై వొత్తిడి చేయడం మంచిదేమోననిపిస్తున్నది. శ్రీ కోదండరామరెడ్డిగారు అకాడమీ సభ్యులుకూడా గనుక వారు శ్రద్ధ తీసుకుని ఈ రంగంలో కొంత కదలికను తీసుకొని రాగలరని మా విశ్వాసం.

అమధ్య 15 ఏళ్లక్రితం తిక్కన వంశీయులనబడేవారు తిక్కన శాశ్వతచిహ్నాన్ని నెలకొల్పేందుకు గాను ప్రొగ్రెసివ్ యూనియన్ వారికి రెండెకరాలపొలం వ్రాసిచ్చినట్లు; ఆతర్వాత ఆ వంశీయులు కొందరు కోర్టు కెక్కడంతో అది రద్దు కావడంకూడా జరిగింది. ఈ ఘట్టంకూడా సరిగాచరిత్ర కెక్కలేదు.

కాబట్టి కోదండరామరెడ్డిగారి సూచన కేవలం కొత్తదేమీకాదు. కాని పాతదై రూపు మాసిపోతున్న ప్రతిపాదనకు

—కొరవ 9 వ పేజీలో

వారం...వారం...

(3వ పేజీ తరువాయి)

చట్టాన్ని తప్పించుకొని, ద్రవ్యం ఆర్జిస్తే- ప్రభుత్వంకూడా తన దోపిడీగాండ్రను తెల్లి వ్యక్తులను దారివెంట దోపిడీచేయి స్తుందా? నేను మద్రాసులో మద్యనిషే ధాన్ని ప్రవేశపెట్టినపుడు, అప్పటి పోలీస్ ఐ. జి. నన్ను కొన్ని ప్రశ్నలువేశాడు. అందుకు సమాధానంగా, త్రాగేవారి సాక్ష్యంతో దొంగ సారా చేసేవారిపై కేసులు పెట్టవలసిందని కోరితిని. కాని, చాలకాలంగా అంతకంటె సులభమైన మార్గాన్ని పోలీసులు అనుసరించారు; దొంగసారాచేసేఃధికలాకార్ఖానచేసినవానిని వెతికి పట్టుకునేబదులుగా, త్రాగినవానిపై నేరం మోపుతున్నారు. ప్రొహిబిషన్ కాన వాన్ని యిది అమలుపరచడమా? ఇది పెద్ద అన్యాయం - ప్రభుత్వంవైపునుంచి జరుగు తున్నది. మనకు కావలసినది చక్కని అమలు. చట్టాన్ని ధిక్కరించిచేసే ఏ పని యైనా కాలక్రమేపీ క్షీణించిపోతుంది; ప్రబలబలం మద్యనిషేధంవైపున వుంటుంది; కల్లు వ్యాపారానికి అనుకూ లంగా ప్రజాభిప్రాయం యెన్నటికీ వుండదు.''

మద్యం కావలెననే బిస్కిరాయుళ్ళ ప్రచారాన్నిగూర్చి ఆ తర్వాత ప్రస్తావించి, తమ ప్రతిష్ఠకోసం పేద ప్రజలనుత్రాగించే వారి మాటలు నమ్మరాదనీ, అమెరికాలో మద్యనిషేధం అమలుగాని పరిస్థితి మన దేశంలోని పరిస్థితి భిన్నమైనవనీ తెలియ జేసి రాజాజీ ఆఖరున యిట్లన్నారు: ''సమా జంలో పేదలస్థాయిపెరగడానికి, కుటుంబ సౌఖ్యం అధికంగావడానికి తోడ్పడే సంస్కరణ మద్యనిషేధం. పేద స్త్రీల అభిప్రాయాన్ని అడగండి. ఇంతటి గొప్ప ద్రోహంతో గాంధీ శతాబ్దిని చెడగొట్ట కుందుముగాక!''

ఈ సమయంలో శుభవార్త: సింహ ళంలో మద్యనిషేధంప్రవేశ పెట్టనున్నారు. దానిని ఆక్షేపించేవారు మనదేశంలోనివారి వలెనే పల్కుతున్నారు.

మద్యం-మద్యనిషేధం – వివాదంలో ఎవరునెగ్గినా మద్యనిషేధచట్టం అమలు కాలేదని తీసివేస్తే, ప్రభుత్వం అనే విధానా నికే దెబ్బతగలదా? ఈ అంశాన్ని లోగానే వివరించాం. చదువరులకది పరిచయం. చర్విత చర్వణమెందుకు?

, , ,

ఐతే, మద్యనిషేధం కాక మిగిలిన సమస్యలపై మన వైఖరి ఎట్లున్నది? ఎట్లుండవలెనో అర్థంవుంటే మన రాజకీ యాల గతి ఇంత అధ్వాన్నంగా వుండదని మునుపే మనవిచేసినాము. ఉదా: కచ్ అవార్డుపై ప్రభుత్వ వైఖరినీ, ప్రతిపక్షాలతో అతిముఖ్యమైన ఒకదాని వైఖరినీ పోల్చి చూడండి. (ఈ ప్రతిపక్షం కుడివైపుది- వామపక్షానగల ఒక తీవ్ర స్వరూపియైన ప్రతిపక్షం చేతులుగల్పింది. అ మీదట మరి రెండు ప్రతిపక్షాలు కలిసివచ్చినవి. అంతట మరొక ముఖ్యుడు కలిశాడు. ప్రభుత్వవైఖరి అవార్డును అమలు జర పడం; ఈ ప్రతిపక్షాల వైఖరి తద్విరుద్ధం. యీ వాదవివాదాల ప్రస్తావన గతవారం కొంతవరకు పాఠకులకు పరిచయమైనది) అఖిల నాయకుడు బలరాజ్ మధోక్ అన్నాడు: ''ఎన్నో అవార్డులు తలక్రిం దైనవి. దీనిని మాన్పించండి. లేకుంటే దిగిపోండి.''

'అవార్డు' ప్రకారంపోయే భూభాగాన్ని గూర్చి అదార్య కృపలానీ వర్ణన వినండాం: ''అది కచ్‌లో పదవభాగం మాత్రమేనని అమకోకండి. కచ్‌లో చాలమంది భాగం అదే. అనగా కచ్‌నంతా యిచ్చివేసి నట్లే!'' పోనీ, దీనివలన శాంతి వస్తుందా అనుకుంటే తననానమ్మకంలేదని ఆయన వ్యక్తీకరించాడు. కచ్ అవార్డు అవార్డే కాదన్నాడాయన!

అంతకుముందు పల్కిన మధులిమయే: ''ప్రధానమంత్రి పదవిని విడిచిపెట్టి ఎన్ని కకు యీ సమస్యమీద నిల్వమనండి. ఆ నియోజకవర్గంలో నేనే పోటీచేస్తాను.'' గురువర్యుడు తండ్రిని ఢీకొన్నాడు. కాని బిడ్డతో పోటీకి తలపడే శిష్యుని సాహసం ప్రశంసనీయమా? అదేమైనప్పటికీ 'అవార్డు'మీద ఆతడి అభిప్రాయాలు జన సమ్మతములు. అందులో సంశయంలేదు. కాంగ్రెస్‌లో అత్యధిక సంఖ్యాకులు అంత రంగికంగా కలిగివుండే అభిప్రాయాన్నే ప్రజాసోషలిస్టుపార్టీ నాయకుడు నథ్‌పాయ్ వ్యక్తంచేశాడు: ''ఇది అవార్డుకాదు, పాకి స్తానుకు రివార్డు. రివార్డు అనగా బహు మానం.

ప్రారంభోపన్యాసంలో మధోక్ ఈ మాటకూడా అన్నాడు: ''కచ్ గొడవ తర్వాత పాకిస్తాన్ మనపై యుద్ధానికి వచ్చింది. తక్షణమే కచ్ విషయమై మన ప్రతిపాదనను ట్రిబ్యునల్ నుండి ఉప సంహరించుకోవలసివుండెను. ఆ పని ఎందుకు చేయలేదు?''

ఆ తర్వాత అతడన్నాడుగదా: ''ఈ ప్రభుత్వం దేశాన్ని కాపాడలేదని తేలింది. విఫలమైనది. ఇక ఇది పోవలసిందే! దీని మార్గాలు దేశాన్ని సర్వనాశనం వైపుకు తీసుక పోతున్నవి. ప్రధానమంత్రి స్వయంగా వైదొలగడం మంచిది. ప్రపం చంలో మన సీమకు ప్రతిష్ఠలేకుండా చేసింది ప్రభుత్వం.''

కాశ్మీర్‌లో ఏం చేశారు? అంగుళం వదలమన్నారు. 20 పిండ్ల పాలనలో నాల్గు దండయాత్రలు వచ్చినవి. 50 వేల చదరపుమైళ్ళ ప్రాంతాన్ని పోగొట్టినారు. ఇట్టి ప్రభుత్వం వుండదగదని మధోక్ ప్రకటించినాడు. ఆఖరున ఇట్లన్నాడు: ''ఈ ప్రభుత్వం దేశాన్ని సరిగా నడపడం లేదు. ఒక ప్రధానమంత్రి వున్నదని అంటున్నారు. నిజంగా ఆమె ప్రధాని యేనా? ఈమె నడిపించే ప్రభుత్వానికి శత్రువులు భయపడరు, మిత్రులు దానిని ఆదరించరు. అటువంటి ప్రభుత్వం దేశాన్ని నడపలేదు.''

ద్రవిడ మున్నేత్ర కళగ ప్రతినిధి కృష్ణమూర్తి ఆ తర్వాత పార్లమెంటులో ప్రసంగిస్తూ ఇట్లన్నాడు: ''కచ్‌లో ప్రభుత్వం దేశానికి ద్రోహం చేసింది. 1947 నుంచీ కచ్‌లో పాక్ హక్కులేమీ లేవన్నదికాని 1965 లో ఏమో వున్నదని పల్కింది. మనకు బ్రిటిష్‌వారు వ్యతిరేకు లని ఎరుగుదుము. ఐనా వారి సలహా ప్రకారం కచ్ విచారణకు అంగీకరించాం. మనకూ-పాక్‌వారికీ ఉమ్మడి న్యాయ మూర్తుల విషయంలో అంగీకారం కుదర లేదు. అటువంటప్పుడు ప్రపంచ సంస్థ కార్యదర్శికి ఆ న్యాయమూర్తి నియామకం ఎందుకు వదిలినాము? పోనీ 1965 లో యుద్ధం రాగానే అందులోనుంచి మనం విడుదల కావలసినది. ఈ మంత్రిమండలి పోతేగాని ఈ 'అవార్డు' అంగీకారం విష యమై ముప్పటించే వీల్లేదు. మధోక్ చెప్పింది నిజం. ఎన్నో కాంగ్రెసేతర ప్రభు త్వాలుపోగా ఈ కేంద్రకాంగ్రెస్ ప్రభుత్వం ఇక వుండరాదు. జాతీయ ప్రభుత్వం రావలెను.''

జాతీయప్రభుత్వం! అదీ మాట. ఇప్పటి కైనా మించిందిలేదు. ప్రతిపక్షాలవారు ఆలోచించినంత అన్యాయంగా లేదు ప్రధానమంత్రి ఇందిరాగాంధి ప్రవర్తన! కొంత ధైర్యాన్ని ప్రకటించి వ్యవహరిస్తు న్నది. వృద్ధజంబుకాలను నొప్పిలేకుండా తప్పించి యువకులకు ప్రభుత్వ సారథ్యం ఇవ్వవలెనని ఆమె సంకల్పించింది.

కాని ఈ సమయంలో ప్రభుత్వనీతిని ఎవరూ హర్షించడంలేదు. ఐక్యాయిల్ విషయంలో ప్రభుత్వవైఖరిని దేశం గర్హిం చింది. కచ్ విషయంలోనూ అంతే.

అట్లని ఈ ప్రభుత్వంపోతే దేశం బల పడుతుందని భావించడానికి వీలులేదు. ఈ కచ్ ప్రస్తావన రాకపూర్వం కాంగ్రెసేతర ప్రభుత్వాలు తమ 'ఐక్యత' విపరీతమై కూలినవని ప్రధానమంత్రి హేళనచేసింది. తనకు దక్కిన అవకాశాన్ని ఆమె విడువ లేదు. ఇప్పుడు తమకుదక్కిన అవకాశాన్ని బలమైన ప్రతిపక్షాలు విడిచిపెట్టలేదు. సరికి సరి వడ్డనజరిగింది.

ఇంత జరిగినా, కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో నిష్క్రమించేసమయం వచ్చిం దని తాను (తనపార్టీ) భావించినా, దేశంకోసం కాంగ్రెస్‌తో అన్నివిధాలా సహకరించడానికి సిద్ధమేనని జనసంఘా ధ్యక్షుడు అటల్ బిహారీ వాజపాయ్ ప్రక టించాడు.

ఈ సమయంలో స్వతంత్రపార్టీ జన సంఘ్‌తో కలియకపోవడం కొంతనయం. సర్వోదయనాయకుడు జయప్రకాశ్ రాజాజీ సలహానే కచ్ అవార్డు విషయంలో ఆవ్వడం ప్రభుత్వానికి మేలైనది. ఈ ప్రతిష్ఠ ఇట్లా వుండగానే దేశానికి జాతీయ ప్రభుత్వాన్ని ప్రసాదించే గౌరవాన్ని మన ప్రధానమంత్రి దక్కించుకోవడం మంచి దని కాంగ్రెస్ హితైషులమతం. తన మూలంగా రెండు సోషలిస్టుపార్టీలు కలిసి రావడంకూడా తనకు గౌరవప్రదమని ప్రధాని తలంచవచ్చునంకూడా వీరి అభి ప్రాయం. ——

డిప్యూటీ డైరెక్టరు

(4 వ పేజీ తరువాయి)

ఒక్కరి పొలాన్ని వారు స్వయంగా చూచి నట్లుంది. ఆ పైరుకు సంబంధించి నిత్యం రిపోర్టులు తెప్పించుకుంటూ, అవసర సలహాలిస్తూ, దాని ఫలితాలపట్ల విశేష మైన ఆసక్తిని చూపుతున్నారు. ఇప్పుడు కొత్తగా ప్రవేశపెట్టాము కాబట్టి, ఈ ఫలి తాలపైనే దాని భవిష్యత్తు ఆధారపడి వుంటుంది కాబట్టి, ప్రత్యేకశ్రద్ధ వహించ వలసి వస్తున్నదని వారన్నారు. ''రైతు లను ఐ. ఆర్.-8 వెయ్యమని మేము ప్రోత్సహిస్తున్నాము. అది విజయవంతం కాకుంటే మేము మళ్ళీ గ్రామాలకు ఎట్లా పోగలం?'' అని రాజుగారన్నప్పుడు, ఈ విధంగా ఎందరు అధికార్లు భావిస్తున్నారు అనిపించింది. అనధికార ప్రజాసేవకులు సరే వినాడో అలాంటి లక్ష్య విధియాలను వదిలేశారనుకోండి!

ఐ. ఆర్.-8 కు సంబంధించి డెల్టాలో కంటే, మెట్ట డెల్టాలో ఎక్కువ ప్రచారం లోకి తీసుకరావాలనేది రాజుగారి సంకల్పం. డెల్టాలో రెండుపుట్లు కాకుంటే, పుట్టిడైనా పండుతాయి; రెండు పంటలు కాకుంటే ఒక పంటైనా పండుతుంది; ఎప్పుడూ దుర్భిక్షంతో బాధపడే మెట్ట తాలూకాల విషయమే శ్రద్ధవహించ వలసి వున్నదని రాజుగారన్నారు. జిల్లాలో సాగు యోగ్యమైన మాగాణి 7, 8 లక్షల ఎకరాలుంటే; డెల్టాలోవుండేది 1 లక్ష 75 వేల ఎకరాలేనంటూ; అన్ని సీజన్లలో మంచి ఫలితాలను యిస్తున్న ఐ. ఆర్ 8 ను మెట్ట ప్రాంతాల వరప్రసాదినిని చేయా లనేది తన ఆకాంక్షని శ్రీ రాజు అన్నారు. అందువల్లే అన్నిసీజన్లలో ఈ వరిపైరును ప్రయోగాత్మకంగావేసి, ఫలితాలను చూడ డం జరిగిందన్నారు. మెట్ట తాలూకాలలో దీనిని గొర్రున వేయవచ్చునని, మూడు నాలుగు వారాలవరకు నీళ్ళ లేకపోయినా, వర్షం లేకపోయినా బ్రతికుండగలదని, ఆలస్యంగా నీళ్ళవచ్చినా దీనిని కాపాడు కొని మెట్టతాలూకా రైతు మంచి ఫలితాన్ని పొందవచ్చునని శ్రీ రాజు చెప్పారు. కావలి, కోట ప్రాంతాల్లో నాశనమై పోయిందనుకొని నరుకబట్టపాలైన ఐ. ఆర్. 8- పిలకలంగా తిరుక్కొని, శక్తిని పుంజు కుని, మంచిఫలితాన్ని యిచ్చింది శ్రీ రాజు పేర్కొన్నారు. కావలి, కందుకూరు రైతులు దీని ప్రత్యేకతను గుర్తించారని; కోట ప్రాంతంలో బాగ వ్యాప్తిలోకివచ్చిం దని; ఇతర చోట్ల కూడా దీని ప్రవేశ పెట్టుటకు ప్రయత్నిస్తున్నామని శ్రీ రాజు చెప్పారు.

రాజుగారి సంభాషణనుబట్టి కలెక్టరు శ్రీ శంకరన్‌కూడా ఈ విషయంలో శ్రద్ధా సక్తులను చూపుతున్నట్లుంది. డిప్యూటీ డైరెక్టరు- జిల్లా వ్యవసాయ శాఖాధికార్ల మధ్య చక్కని సహకార సమన్వయ సంబంధం నెలకొని వుండడం అభినంద నీయమైన ఒక అంశం. కలెక్టరు- వ్యవ సాయశాఖ కలిస్తే, వ్యవసాయ రంగంలో విప్లవాన్నే తేవచ్చు! -మా. ప్ర. ని.

జల పరిశోధన

(4 వ పేజీ తరువాయి)

అవసరమైతే అప్పు నప్పు యిచ్చి విద్యు చ్ఛక్తి సంపాదించుకోవాలి.

● నీళ్లు పడినవని తేల్చుకున్న తర్వాత సబ్‌మర్సిబుల్ పంపు వగైరాలు అమర్చుటకు ఐ. ఎ. ఐ. సి. కంపెనీ, డిన్ రోజ్ ఎస్టేట్, మౌంట్‌రోడ్డు, మద్రాసు-2 వార్లకు వ్రాస్తే వాళ్ళువచ్చి, అన్నీ చూచి, ఉల్డ్ టెస్ట్ చేసి నీళ్లకు తగినట్లు ఏరకం పంపు వేయవలెనో నిర్ణయించి, తెచ్చి బిగిస్తారు.

● ఈకృషిలో విజయులైతే అదృష్టం వరించినట్లే భావించవచ్చు. ఈ కృషికి చదువు, డబ్బు, పలుకుబడి అన్నీ అవసర మనేది మరచిపోకూడదు. -మా వ్య. ని.

తిక్కన - పాటూరు

(8-వ పేజీ తరువాయి)

ప్రాణంపోస్తున్నది. తిక్కనపేరు చెప్పుకొని అయినా పాటూరును అభివృద్ధి పరచడం; సారస్వత పటంలో దానికొక స్థానాన్ని కల్పించడం అవసరం. ఈ విషయంలో బుచ్చిరెడ్డిపాళెం సమితివారుకూడా వొక ప్రతిపాదనను పంపి ప్రభుత్వాన్ని ఆలో చించేటట్లు చేయడం అవసరం.

ఏమైనా తిక్కన మనవాడు-మనగడ్డ మీదనే భారతాన్ని ఆంధ్రీకరించాడు అని 'స్రవ్' చేసుకొనే, లేదా, ఎవ్వడో 'స్రవ్' కాజేసిన అంశాన్ని పునః ప్రతిపా దించుకునే స్తోమతను మనం ముందు పిర్పర్చుకోవాలి. —మా. ప్ర. ని.

——

పంచాంగం

ముహూర్తములు

మార్చి 10, 15 తేదీలు ముహూర్త దినములు.

గ్రహకూటమి

మార్చి 14 తేదీ మొదలు ఏప్రెల్ 12 తేదీ వరకు, మీన జలరాశిన, రవి శని రాహు సంచారమ్.

మార్చి తిథులు

9 శని	దశమి	రా. 2-27 గం.వ.
10 ఆది	ఏకాదశి	రా. 3-21 గం.వ.
11 సోమ	ద్వాదశి	రా. 3-37 గం.వ.
12 మంగళ	త్రయోదశి	రా. 3-23 గం.వ.
13 బుధ	చతుర్దశి	రా. 2-23 గం.వ.
14 గురు	○పూర్ణిమ	రా. 1-32 గం.వ.
15 శుక్ర	కృష్ణపాడ్యమి	రా.11-41 గం.వ.

—నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి.

——

పశువులు పోయినవి

(1) బుగకొమ్ముల ఎద్దుఆవు, (2) తెల్లఆవు-మోకాటిమీద వాతచిహ్నం (3) సూడుపెయ్య, యీ పాటికి యీనివుండ వచ్చు. (4) తెల్ల తరుపుదూడ (5) (6) దోర బుడ్డఆవులు. (7) దోర బుడ్డ కోడె దూడ (8) తెల్ల ఎద్దుఆవు. ఈ పశువులు మనుబోలు సమీపం కట్టువవద్దలో మేతకు తోలియుండినవి. సుమారు 6 మాసముల నుండి కనుపించడంలేదు. పోనిడి తెలిపిన వారికి రూ. 116/- బహుమతి యిస్తాము.

పర్వతరెడ్డి సుందరరామరెడ్డి,
వెలగలపాడుగ్రామం, వాటంబేడు పోష్టు,
వయా సూళ్లూరు పేట - నెల్లూరుజిల్లా.

నెల్లూరుజిల్లా అఫిషియల్ రిసీవరు కోర్టులో

నెల్లూరు సబ్‌కోర్టు: ఐ. పి. నెం. 4/1958.
చిక్కిరెడ్డి పెంచాలరెడ్డి - తండ్రి వీరారెడ్డి,
పెనుబర్తిగ్రామం - నెల్లూరు తాలూకా.
... — యిన్‌సాల్వెంటు.

పై నెంబరులో యిన్‌సాల్వెంటువల్ల రావలసిన బాకీలకు ఆయా క్రెడిటర్లు తమ బాకీ రజావు పత్రములను యీ ఆఫీసులో 1-4-68 తేదీ పగలు 2 గంటలు లోగా దాఖలు చేసుకొనవలయును. అట్లు దాఖలు కాబడని బాకీవారులకు దామాషా పంపి యివ్వబడదు.

—బి. విశ్వనాథం,
అఫిషియల్ రిసీవరు - నెల్లూరు.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

E. P. No. 107 of 1966.

S. C. No. 1088 of 1952.

అన్నంరెడ్డి వెంకురెడ్డి —వాది.
గుండుబోయిన కృష్ణయ్య —ప్రతివాది.

ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తి పై కోర్టు వారివల్ల 12-3-1968 తేదిన బహిరంగ యాలము వేయబడును.

షెడ్యూలు:-

(1) నెల్లూరు డి. రి. జిలాకా నెల్లూరు తాలూకా, కుడితిపల్లి కోత్రియంలో ప్రతి వాదికి హక్కు భుక్తములు గల కుంకుడు మాను చేనుకు హద్దులు:- [తూ] పంట కాల్వ [ద-ప] కన్నం సుబ్బయ్య భూమి [ఉ] కొరది కృష్ణయ్యభూమి. ఈ హద్దుల లోని య 0-42 ట్లు క్రయం రూ. 500/-

(2) ఓటో గ్రామంలో ప్రతివాదికి హక్కుగల మిట్ట-మాగాణి ప్రతివాదికి చింతచెట్టుపొలంకు హద్దులు:- [తూ] బండు రోశయ్యభూమి [ద] నారాయణ వెంకయ్య భూమి [ప] పంటకాల్వ [ఉ] చలకోటి పెదవెంకయ్య భూమి. యీ హద్దులలోని య 0-51 ట్లు క్రయం రూ. 600/- లు. షరా:- మొదటిఐయిటము మొదట వేలము వేయబడును. Vide Order E. A. No. 59 of 66.

—కనుపర్తి శేషమాధవరావు,
వాది అడ్వకేటు,

నరసరావుపేట అడిషనల్ ము॥ సే॥ కోర్టులో

S. C. No. 534 of 1967.

గొనగుంట్ల కాశీవిశ్వనాథం —వాది.
కారంశెట్టి సుబ్బరామయ్య అనువారికి
... —ప్రతివాది.

యీ నెంబరు ప్రతివాదికి ఎన్ని పర్యా యములు నోటీసు చేయించినను ముట్ట నందున నోటీసులో వక్కాణింపబడిన నిమిత్తము 22-3-68 తేదికి వాయిదా అయివున్నది. గనుక మీకుగం ఆక్షేపణలు తెల్పుకునేది.

—కె. వి. సుబ్రహ్మణ్యశాస్త్రి,
వాది అడ్వకేటు.

లోకవృత్తం

(3 వ పేజీ కొరవ)

విదితమని మిగిలినవారికి అనిపించిందట.

వళలో యుగోస్లావియాలేదు, ఉత్తర కొరియాలేదు, ఉత్తర వియత్నాంలేదు. చైనా-దాని కాలాపాకు రాజ్యాలు, పార్టీలు లేనేలేవు.

రుమేనియా తన స్వాతంత్ర్య వైఖరిని ప్రదర్శించి, రష్యా మాటకు బైనవడానికి దేశదేశాలవారురాలేదని ప్రకటించి, నళలో నుంది 'వాకాటి' చేసింది. రుమేనియా ప్రతినిధులు తమ రాజధాని బు ఖా రెస్ట్ నగరం చేరినారు.

ఇందు లో రష్యా బాధపడవలసిన అంశం ఏమిలేదు. అవ్యవంచంలో స్వేచ్ఛ లేదు. దానిని అభ్యానం చేయడానికై అనేక సీమలు, పార్టీలు తమకు తోచినవిధంగా ప్రయత్నిస్తున్నవి.

స్వేచ్ఛ అనేది కమ్యూనిజానికి కొత్త నమన్య. కూడుగుడ్డల నంగతి కమ్యూనిస్టులు బాగా ఎరుగుదురు. కాని ఈ స్వేచ్ఛపై బా రె న్న డూ పరిశోధన చేయలేదు.

హిట్లర్ కొట్టిన దెబ్బకు వారికి ప్రజా స్వామికం మాట్యం తెలిసివచ్చింది. కాని అందులోని ముఖ్యాంశాన్ని తెలుసుకోడానికి కొంతకాలం పడుతుంది. ఇప్పుడు జరిగేదంతా ప్రవనవేదన.

ఎర్రబిసిమలు పాశ్చాత్యరాజ్యాల పద్ధతిని పూ ర్తి గా అంగీకరించలేవు రష్యా పద్ధతి గిట్టదు. మరొకమార్గం?

అదే అన్వేషణలో వున్నది.

పిత్నాం అనే మహా సంకటం ఎదుర్కొన్నప్పుడుకూడా వీరంకాలేని రాజ్యాలు ఒక క్షణమివ ఎన్నడూ నడువలేవు. ఆ తత్వంలోని విగువు నడలింది. నూత్న తత్వాన్ని వెతుక్కోవలెను. లేదా వున్న తత్వాన్ని నందర్భాను సారంగా మార్చుకోవలెను.

ఖుడాపెస్ట్‌లో జరిగే పరీక్ష అదే. మిగిలిన వ్యవహారమంతా అర్థాటవందాంగమే. అది లాంఛనప్రాయం.

——

హైవేసుశాఖ

(3 వ పేజీ కొరవ)

యిబ్బందిగానే వుంటుంది. అట్లనే ఈకారూ అదే ప్రమాదంలో చిక్కుకున్నది. మలుపు నంగతి తెలియకుండా నేరుగా వెళ్ళినందువల్ల కాలవలో పడిపోవల్సి వచ్చింది. పడ్డది. ఆ మా ర్గా న ఆనమయంలో పోతుండిన్‌కొందరు వ్యక్తులు వరుసగా వరుసగా కాలవలోతూరి పనిపిల్లలను, ఆడవాళ్ళను, పిలిలోపడ్డ కారునుండి బయటకు తీసినినారు. అదే ఈ ప్రమాదం పి రాత్రి పూటో జరిగివుంటే, చీకటి అ భగవంతుడే దిక్కు అయివుండాలి.

ఈ ప్రదేశంలోనే ఇదివరలో అనేక ప్రమాదాలు జరిగి, అనేకులు ప్రా ణా లు కోల్పోయారు. చిన్న అవృష్టం బాగుండి ప్రాణాలతో బయటపడ్డారు. నిరంతర ప్రమాదాలకు అలవాలమైన యీ ప్రదేశం మన హైవేస్ ఇంజనీర్లకు కనపడదా? లేక నిర్లక్ష్యమా? నాయుడుపేట ఫోటోహవున్ వారి తీసిన ఫోటోయే ఇది. —మా. వి.

——


కనుపూరుకాల్వ

(మొదటిపేజీకొరవ)

ముందుగా చెల్లించవలసిన కనుపూరు కాల్వ వనిని పూర్తిచేసేస్థితిలో ప్రభుత్వంలేదనీ; రైతులూ చెల్లించేస్థితిలోలేరనీ; కలెక్టరు, వ్యవసాయశాఖ డివ్యూటీడైరెక్టరు ప్రభృతులు ఈ విషయంలో శ్రద్ధవహిస్తూ బొంబాయి రీసైనాన్స్ కార్పొరేషన్‌ద్వారా ఏరియా డెవలెప్‌మెంట్ పథకంక్రింద ల్యాండ్‌మార్టిగేజ్ బ్యాంకులమార్గంగా రైతులకు అప్పు లు యిప్పించగలిగితే, ఆ ప్రాంతాన్ని ప్రభుత్వానికి అభివృద్ధివన్నుగా చెల్లింది, ఆ అప్పును వాయిదాలలో తీర్చుకునే ఏర్పాటుమార్గాన్ని కలెక్టరు, డివ్యూటీ డైరెక్టరుగారలు చూ పి మ్ము న్నా రని, రైతాంగం ఈ అవకాశాన్ని వినియోగించుకొని, కా ల్వ ని పూర్తిచేసుకొనుటకు పూనిక వహించాలని విజ్ఞ ప్తి చే శా రు. నమితి ప్రాంతంలో విద్యుద్బక్తి ఔన్నత్యమును గూర్చి కూడా శ్రీ దశరథరామిరెడ్డి ప్రస్తావించారు.

కలెక్టరు శ్రీ శంకరన్ మాట్లాడుతూ 60 లక్షల రూపాయలు ఖర్చయి నిరుపయోగంగావున్న ఈకాల్వపరిస్థితి విచారకరమని, రైతులందరూ సహకరించేఎడల ఈ పథకాన్ని పూర్తిచేయుటకు వ్యయ మించగలమని, దీనివల్ల మూడు 18 వేల ఎకరాలకు లాభం కలుగగలదని వెల్లడించారు. విద్యుద్బక్తి విషయంలో కూడా శ్రద్ధవహించగలనన్నారు. శాసనసభ్యుడు శ్రీ వేమారెడ్డి వెంకటరెడ్డి, వ్యవసాయాధికారి శ్రీ వేమారెడ్డి వెంకటరెడ్డి, వ్యవసాయాధికారి తన కృషి వుండగలదని హామీయిచ్చారు. నమితి ఉపాధ్యక్షుడు శ్రీ కవూరి వెంచు కృష్ణయ్య మాట్లాడుతూ, రైతులందరూ శ్రద్ధానక్తులతో వున్నారనీ, గ్రామగ్రామాన కనుపూరుకాల్వ కమిటీ ఏర్పరిచే కృషి జరుపుతున్నారని చెప్పారు. —ఉ. వి.

——




వాకాటి వీరారెడ్డి ధర్మశాల అభివృద్ధి-విజ్ఞప్తి

నెల్లూరు మండల రోగార్తులకు మద్రాసులో స్వర్గీయ వాకాటి వీరారెడ్డిగారు ఏకాకిగా, నిస్వార్థంగా దశాబ్దాల వర్యంతం చేసిన అవిశ్రమైన సేవలకు చిహ్నంగా మద్రాసు రాయపేటలో 1½ యకరాల విస్తీర్ణ ప్రదేశంలో నెల్లూరు వదాన్యుల విరాళాలతో లౌకనత్వం నిర్మించబడి, 1954-లో ప్రారంభించబడిన విషయం ఎల్లరకు తెలిసినదే. అది ఈ నాటికి నెల్లూరు రోగులకేగాకుండా ఇతర ఆంధ్రప్రాంతాలనుంది వెళ్ళేవారికిగూడా ఎంతో అనువైన ఆశ్రయస్థానంగా వుంటున్నది.

దానిని ఇప్పుడు మరింత విస్తృతపర్చి, కుటుంబ నమేతంగా వుండేందుకు స్నాన-వంటకాలతో కూడిన యోగ్యమైన వివిధ వనతిసౌకర్యాలకు నమకూర్చి ఇతోధికంగా వుపయోగపడే విధమై 18 విడివిభాగాలు (Tenaments) తో కూడిన మందిరకట్టడాన్ని నిర్మించడం వుచితంగా వుంటుందని నిర్ణయించబడింది. ఈ కట్టడానికి దాదాపు 2 లక్షల రూపాయలవుతుందని అంచనా వేయబడింది. ఈ విశాలమైన - సుందరమైన కట్టడపు వివరాలు ఈ చిత్రాలలో చూడవచ్చు. కట్టడం పూర్తయినప్పుడు ప్రవేశదృశ్యం పై చిత్రంలావలె గంభీరంగా వుంటుంది. ప్రక్కనున్న చిత్రంలో వొక్కొక్క విభాగంలోని వసతుల వివరం చూడవచ్చు.

ప్రస్తుతానికి నత్రం నిధి 80 వేల రూపాయలు మాత్రమే వుంది. ఇంకా 1 లక్ష 70 వేలైనా కావల్సి వున్నది. నత్యం నిర్మాణమప్పుడు నెల్లూరు వదాన్యులు సహాయపడినట్లుగానే యిప్పుడీ అభివృద్ధికృషిలో సైతం మరింత వుదారంగా చేయూత నివ్వగలరనే విశ్వానం మాకు దృఢంగా వున్నది. ఒక్కొక్క విభాగానికి 10 వేలు అవుతుంది. ఆ వదివేలిచ్చిన దాత కొక్కేమేరకు ఆ విభాగం నామకరణం చేయబడుతుంది. ఒక్కొక్కదాని ముందుగా ప్రత్యేకంగా పాలరాతి నామకరణ ఫలకం అమర్చబడుతుంది. అంతేగాకుండా ఆ దాత సంవత్సరంలో 60 రోజులపాటు వుచితంగా అందులో వుండవచ్చు.

మద్రాసులో ప్రస్తుతం అనేక ప్రాంతాలకు సంబంధించిన సమాజాలవారు అనేక విధాలైన సేవావనతి కేంద్రాలను నడువుతున్నారు– వైద్య, విద్యా సంస్థలు, కళ్యాణమండపాలు నడువుతూ సార్థకమైన సేవచేస్తున్నారు. మద్రాసులో ఎన్నోళ్ళనుండో, ఎంతమందో అంధులున్నప్పటికి ఇట్టాంటి చెప్పుకోదగిన వొక్క కట్టడమూలేదు అంధ్రసమాజంపేర. ఇప్పుడు ఈ 18 విభాగాలతో కూడిన భూనిర్మాణం పూర్తయినపుడు దానిమీద సంవత్సరానికి కొన్నివేల ఆదాయం వస్తుంటుంది. ఆ ఆదాయంతో అంధ్ర కళ్యాణమండపం వొకటి ప్రత్యేకంగా యీ నత్రపు ప్రాంగణంలోనే నిర్మించే ఆలోచనకూడావుంది. ఈ రూపంగా అంధుల– ముఖ్యంగా నెల్లూరు మండలీయుల గౌరవ కీర్తిసౌధం మద్రాసులో ప్రతిష్ఠావనకు పిలవుతుంది. ఈ నిర్మాణ కృషిలో నెల్లూరువారు ప్రత్యేకింది శ్రద్ధవహించి తమ సహాయ సహకారాలను అందజేయాలని విన్నవించుకుంటున్నాను.



TYPICAL DETAIL PLAN

1. రూము 2. బాత్ రూము 3. వంటగది 4. రూము 5. వరెండా 7. పాసేజ్

గతంలో, 1951 లో యీ ధర్మనత్ర నిర్మాణమప్పుడు విరాళాలిస్తామని వాగ్దానం చేసినవారు ఎంతమందో వున్నారు. వారంతా ఈ అవకాశాన్ని వినియోగించుకోవల్సిందిగా ప్రార్థిస్తున్నాను.

రేబాల లక్ష్మినరసారెడ్డి, కార్యదర్శి.
వాకాటి వీరరాఘవరెడ్డి ధర్మశాల – మద్రాసు.

Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore. (A. P).